2వ పేజీలో...

జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశానికి

సిద్ధం చేయాలి

కలెక్టర్ దివాకర టి.ఎస్

వేగంగా ఇళ్ల నిర్మాణ పనులు జరిగేలా చర్యలు చేపట్టాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన కలెక్టర్

ఖమ్మం ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తయిన ఇండ్లను గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ మిటింగ్ హాల్ నందు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీజ తో కలిసి హౌజింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా

పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా

విద్యా కార్యక్రమాల అమలుపై కీలక ఆదేశాలు

2వ పేజీలో...

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించే విద్య వారోత్సవాలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన,

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

శుక్రవారం 01, మే 2026 16 పేజీలు

మణుగూరు ఏరియాలో 103 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

ఇదే స్ఫూర్తితో బొగ్గు ఉత్పత్తి చేయాలి

ఏరియా జీఎం దుర్గం రామచందర్

16వ పేజీలో...

పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా

విద్యా కార్యక్రమాల అమలుపై కీలక ఆదేశాలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించే విద్య వారోత్సవాలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా కార్యక్రమాల అమలు, తదితర అంశాలపై గురువారం, హైదరాబాదు నుంచి విద్యా శాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తో కలిసి రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి మాట్లాడుతూ.. 20262027 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని 2700 ప్రభుత్వ పాఠశాలలలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్, మరుగుదొడ్లు, తదితర సౌకర్యం లేని పాఠశాలలలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంటర్, పదో తరగతిలో ఫెయిల్ అయిన ప్రభుత్వ విద్యా సంస్థల విద్యార్థులకు అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యా శాఖ ఆధ్వర్యంలో మే 11వ తేదీ నుంచి వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులతో శంకుస్థాపనలు చేయించాలన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులను, ప్రజాప్రతినిధులను, అధికారులను భాగస్వాములు చేస్తూ విద్యా శిబిరాలు, వర్క్ షాప్ లు, బడిబాట, తదితర కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. విద్యా వారోత్సవాల కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వార్తలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు, విద్యుత్, తాగునీటి కొరత ఉన్న పాఠశాలల్లో యూడైస్ పోర్టల్ ప్రకారం తక్షణమే పనులు పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు పోర్టల్ లో నివేదికలను సరిగా నమోదు చేయాలన్నారు. కేజీబీవీలలో పది, ఇంటర్ సప్లిమెంటరీ విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులయ్యేలా రెమెడియల్ కోచింగ్ నిర్వహించాలన్నారు. విద్యార్థుల కోసం వేసవి క్యాంపులు నిర్వహించి, సప్లిమెంటరీ కోచింగ్ ఇవ్వాలన్నారు. అనంతరం విద్యా శాఖ సంచాలకులు మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మే 11 నుంచి 16 వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో సర్పంచులు, వార్డు సభ్యులు, పాఠశాల విద్య కమిటీలతో వర్క్షాప్ నిర్వహించాలన్నారు. బడిబాట అండ్ పిటిఎం ఎన్రోల్మెంట్ డ్రైవ్ కింద విద్యార్థుల నమోదుకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. బడి బాటపై ర్యాలీలు చేపట్టి, అవగాహన పెంపొందించాలన్నారు. డ్రాపౌట్ అయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, తిరిగి బడిలో చేర్పించాలన్నారు. జిల్లాలో పాఠశాల విద్యను బలోపేతం చేయడానికి, ముఖ్యంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ 1వ, 2వ సంవత్సరం డ్రాపౌట్ విద్యార్థులను తిరిగి బడిలో చేర్పించడానికి జిల్లా విద్యా శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. బాలబాలికల భద్రత, సాంస్కృతిక కార్యక్రమాలు, చేతి కళలు వంటి కార్యక్రమాలను నిర్వహించి, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించాలన్నారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల సర్వతోముఖా భివృద్ధికి, నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యా యులు, తల్లిదండ్రులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి బి. నాగలక్ష్మి, విద్యాశాఖ జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, ఏసీజీఈ మాధవరావు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశానికి సిద్ధం చేయాలి

మొదటి పేజీ తరువాయి..

జిల్లాలో మొదటి విడతగా 16497 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ అన్నారు. 2520 ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, గృహ ప్రవేశాలు జరగగా, మిగతా ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. లబ్ధిదారులకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందించాలని, క్షేత్ర అధికారులు క్రియాశీలకంగా ఉంటూ, పనుల్లో రోజువారీ ప్రగతి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు నిరంతర సమీక్షలు చేస్తూ, పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకుందని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అన్ని మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు స్లాబ్ దశలో ఉన్న ఇళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష లో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లాలోని హౌజింగ్ ఇంజనీర్లు, హౌసింగ్ ఏఈలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు ఊరట ఇచ్చిన న్యాయస్థానం

-16 సంవత్సరాల సుదీర్ఘ విచారణకు నేటి తో తెర

వరంగల్ లీగల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం, నాటి ఉద్యమ అవసరాల కోసం చేపట్టిన రైలు రొఖోలో పాల్గొన్నారంటూ రైల్వే పోలీసులు నమోదు చేసిన కేసులో 13 మంది ఉద్యమకారులపై మోపిన అభియోగాలను కొట్టివేస్తూ హనుమకొండ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గండు రామలింగం గురువారం తీర్పు ఇచ్చారు. కేసు పూర్వపరాల్లోకి వెళితే 28 మే 2010 రోజు రాత్రి సమయంలో నెక్కొండ ఇంటికన్నె మార్గంలోని రైల్వే లైన్ పై పెద్ద పెద్ద చెట్లను కొట్టివేయడమే కాక రైలు పట్టాలకు సంబంధించిన క్లిప్పులను తీసివేసి రైలు నడువకుండా చేశారన్న అభియోగంతో నెక్కొండ మండలం అలంకాని పేట గ్రామానికి చెందిన 12 మంది ఉద్యమకారులతోపాటు అప్పటి నర్సంపేట పొలిటికల్ జేఏసీ చైర్మన్ సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్ పై వరంగల్ రైల్వే పోలీస్ విభాగం రైల్వే యాక్ట్ లోని 147, 150 సెక్షన్ ల కింద కేసు నమోదు చేసి ఉద్యమకారులను జైలుకు తరలించారు. రైల్వే సెక్షన్ ఇంజనీర్ రుక్మాంగద నాయుడు ఇచ్చిన ఫిర్యాదు పై అప్పటి వరంగల్ రైల్వే పోలీస్ ఇన్స్పెక్టర్ చైతన్య చందర్ వీరిపై కేసు నమోదు చేశారు. అప్పటి రైల్వే పోలీస్ డీఎస్పి దక్షిణామూర్తి కేసు దర్యాప్తు చేసి రైల్వే కోర్టులో చార్జ్ షీటు దాఖలు చేశారు. కాజీపేట లోని రైల్వే కోర్టులో ఈ కేసులో ఉన్న ఉద్యమకారులు గుంటుక సోమయ్య, అంబటి శ్రీనివాస్, మాదాసు యాకయ్య, మాదాసు రవి, మాసం వెంకన్న, తాత సుధాకర్, సూరం రమేష్ రెడ్డి, మాదాసు రామ్మూర్తి, హాజరయ్యారు.

మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల వద్ద పనులు వేగవంతం చేయండి

ఇరిగేషన్ కార్యదర్శి రాహుల్ బొజ్జా

మహదేవపూర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ (లక్ష్మీ), అన్నారం (సరస్వతి) బ్యారేజీలను రాష్ట్ర ఇరిగేషన్ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బోర్ హోల్స్ పనుల పురోగతిపై సమీక్ష జరిపిన కార్యదర్శి, అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి సాంకేతిక పరిశీలన పనులను శుక్రవారం నుండి వేగవంతం చేయాలని ఆదేశించారు.డ్రిల్లింగ్ పనులు గట్టి శిలా పొర వరకు కొనసాగించాలని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సిబ్బంది వసతి, నిరంతర విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎన్సీ రమేష్ కుమార్, సీఈ శ్రీనివాస్ గుప్తా, ఈఈలు తిరుపతిరావు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ సంస్థలు మన దగ్గరికి వస్తున్నాయి..!

- ప్రొఫెసర్ సుంకరి జ్యోతి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

హన్మకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లోని ఉద్యోగ కల్పన కేంద్రం ఆధ్వర్యంలో ప్రముఖ కార్పొరేట్ కంపెనీ మ్యాట్రిక్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉద్యోగ భర్తీ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ హైదరాబాదులోని ప్రముఖ కార్పొరేట్ సంస్థలు మన కళాశాలకు వచ్చి ఉద్యోగ భర్తీ కోసం డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇటువంటి అవకాశాన్ని కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడం, ఇంటర్వ్యూలలో ధైర్యంగా పాల్గొనడం ద్వారా మంచి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో కళాశాల ఉద్యోగ కల్పన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్ జితేందర్, డాక్టర్ సరిత, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగ కల్పన కేంద్రం నిర్వహించిన రాతపరీక్షకు 200 మంది విద్యార్థులు హాజరయ్యారు.

మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు

కల్పనా సునీల్ నాయక్

బయ్యారం,ప్రభాతవార్త,ఏప్రిల్ 30

నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ కు బయ్యారం మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు కల్పనా సునీల్ నాయక్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కల్పనా సునీల్ నాయక్ మాట్లాడుతూ నవతరం నాయకురాలు,ప్రజల మనసులు గెలుచుకున్న జన హృదయ నేత,జనం మెచ్చిన నేత జనం కోసం తపించే నేత ప్రజలు మెచ్చిన నాయకురాలు హరిప్రియ నాయక్ నాయకత్వంలో ఇల్లందు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని,మీకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షి స్తున్నానని అన్నారు.

అనుమానాస్పద స్థితిలో కాంగ్రెస్ నాయకుడు శేషయ్య మృతి ...

మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న బంధువులు...

నా భర్తను కొట్టి ఉరేసినట్టు చిత్రీకరించారు అంటూ భార్య ఆవేదన ..

.రెండుసార్లు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన వైనం...

దర్యాప్తు చేస్తున్న పోలీసులు...

నాగులవంచ కాలనీలో విషాద ఛాయలు...

చింతకాని ప్రభాత వార్త ఎప్రిల్ 30

అనుమానాస్పద స్థితిలో కాంగ్రెస్ నాయకుడు కాంపెల్లి శేషయ్య మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నాగులవంచ రైల్వే కాలనీ గురువారం చోటుచేసుకుంది స్థానికులు పోలీసుల తెలిపిన వివరాల మేరకు నాగులవంచ రైల్వే గ్రామానికి చెందిన కాంపల్లి శేషయ్య అనే కాంగ్రెస్ యువ నాయకుడు గురువారం తెల్లవారుజామున పాడుబడ్డ ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పలువురిని ఆశ్చర్యానికి అనుమానలకు గురిచేసింది శేషయ్య రైల్వే కాలనీ గ్రామపంచాయతీలో రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలో విధేయతకు మార్గదర్శకంగా ఉంటూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు అత్యంత సన్నిహితుడిగా ఎదుగుతూ పార్టీలో మంచి పేరును నైపుణ్యం కలిగి ఉన్నాడు అటువంటి శేషయ్య ఉరేసుకుని చనిపోవ డం పలు అనుమానాలకు తావిస్తోంది వాస్తవానికి నా భర్త కాంపల్లి శేషయ్య పిరికివాడు కాదని ఆత్మహత్య చేసుకొని చనిపోయే పరిస్థితి లేదని నా భర్తను కావాలనే ముగ్గురు వ్యక్తులు కొట్టి చంపి ఉరివేసుకుని చనిపోయాడని చిత్రీకరించి నా భర్తను చంపారని శేషయ్య భార్య స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది దీంతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నప్పటికీ శేషయ్య మృతి వెనక పలు అనుమానాలు ఉత్పన్నమవుతున్నాయి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరేందర్ తెలిపారు శేషయ్య మృతదేహాన్ని మాత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరావు నాగులవంచ మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం ఆలస్యం బసవయ్య సిపిఎం పార్టీ నాయకులు బండి నరేష్ లేతాకుల గోపయ్య ఆయా పార్టీ నాయకులు తదితరులు నివాళులర్పించారు

అర్ధరాత్రి వ్యక్తులపై దాడి

కేసు నమోదు చేసిన 2 టౌన్ పోలీసులు

రుద్రంపూర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

చుంచుపల్లి మండలం ధన్బాద్ పంచాయతీ పరిధిలో నివసిస్తున్న గుంటి భాస్కర్ కుటుంబం పక్కనే ఉన్న పూల రవీందర్ ఇంటి వద్ద ఉన్న కొబ్బరి చెట్టు కాయలు తరచుగా పడి భాస్కర్ ఇంటి పైకప్పు రేకులు పగలడమే కాకుండా ఇంట్లో ఉన్న పిల్లలకు గాయాలు కావడంతో, చెట్టును తొలగించాలని గత కొన్ని రోజులుగా ఇరు కుటుంబాల మధ్య వాగ్వాదాలు కొనసాగుతున్నాయి. ఈ విషయంపై ఇరువురు కుటుంబాలు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఇటీవల కొత్తగూడెం డిఎస్పి ఆధ్వర్యంలో ఇరువురికి కౌన్సిలింగ్ కూడా నిర్వహించారు. అయితే బుధవారం అర్ధరాత్రి సుమారు ఒంటిగంట సమయంలో పూల రవీందర్, నాగరాజు, అనిల్, జీవన్, కార్తీక్ అనే వ్యక్తులు గుంటి భాస్కర్ ఇంట్లోకి ప్రవేశించి విచక్షణారహితంగా దాడి చేయడంతో భాస్కర్ తలకు తీవ్ర గాయాలు కాగా, రుంజ అభిలాష్, గుంటి లక్ష్మి కూడా గాయపడ్డారు. రుంజ అభిలాష్ ఫిర్యాదు మేరకు టూ టౌన్ ఇన్స్పెక్టర్ డి. ప్రతాప్, సబ్ ఇన్స్పెక్టర్ కిషోర్ సంఘటన స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై కిషోర్ తెలిపారు.

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం...

కారు ఢీకొని సింగరేణి యువ ఉద్యోగి మృతి

రుద్రంపూర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో సింగరేణి యువ ఉద్యోగి మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. టూ టౌన్ ఇన్స్పెక్టర్ డి. ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం.. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీ పరిధిలో నివసించే రూపేష్ పాసి (36) సత్తుపల్లి కిష్టారం ఓపెన్ కాస్ట్లో జనరల్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం రాత్రి సుమారు 11:15 గంటల సమయంలో రుద్రంపూర్ నుండి కొత్తగూడెంకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలోని జాతీయ రహదారిపై చంద్రుగొండ నుండి కొత్తగూడెం వైపు వెళ్తున్న టీజే 28 9512 నంబర్ గల కారు అతనిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రూపేష్ పాసికి తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు తీర్పు

కేసు కొట్టివేత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన కోట సాయిరాం ఆత్మహత్య కేసులో అతని అత్తమామలపై నమోదైన కేసును కొత్తగూడెం అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు కొట్టివేసింది. 2021 సంవత్సరంలో రెడ్డిపాలెం గ్రామానికి చెందిన కోట సాయిరాం ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనకు అతని అత్తమామలు మోదుగు వెంకటేశ్వర్లు, అలివేలు వేధింపులే కారణమని ఆరోపిస్తూ మృతుని కుటుంబ సభ్యులు బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు కొత్తగూడెం అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో విచారణకు వచ్చింది. ప్రాసిక్యూషన్, డిఫెన్స్ తరఫు న్యాయవాదుల మధ్య సుదీర్ఘ కాలం పాటు వాదోపవాదాలు కొనసాగాయి. సాక్షులను విచారించడం, ఆధారాలను పరిశీలించడం జరిగింది. విచారణ అనంతరం న్యాయమూర్తి కవిత తీర్పును వెలువరిస్తూ... నిందితులు వేధింపులకు పాల్పడ్డారనడానికి సరైన విశ్వసనీయ సాక్ష్యాధారాలు లేవని అభిప్రాయపడ్డారు. అనుమానానికి తావులేకుండా నేరం రుజువు కాకపోవడంతో కేసును కొట్టివేస్తూ నిందితులను నిర్దోషులుగా ప్రకటించారు. ఈ కేసులో నిందితుల తరపున న్యాయవాదులు ముత్యాల కిషోర్, జగదీష్ వాదనలు వినిపించారు.

భార్యపై భర్త హత్యాయత్నం

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని కె గంగోలు గ్రామానికి చెందిన కనుకు సంతోష్ నందిని భార్య భర్తల మధ్య వివాదం తలెత్తగా బుధవారం రాత్రి భర్త సంతోష్ భార్యపై కత్తితో హత్యాయత్నం చేయగా ఆమె ఆత్మ రక్షణ కోసం చెయ్యి అడ్డుపెట్టింది దీంతో ఆమె చేతికి తీవ్ర గాయం అయింది చేతికి అయిన గాయం వల్ల తీవ్ర రక్తస్రావం అవడంతో ఆమెను కుటుంబ సభ్యులు 108 ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు అక్కడ నందినికి ప్రాథమిక చికిత్సలు నిర్వహించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు తరలించారు జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

వ్యక్తి అదృశ్యం

దమ్మపేట, రూరల్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

వ్యక్తి అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని నాచారం గ్రామంలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దేరంగుల నాగరాజు అనే వ్యక్తి కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 24వ తేదీన కూలి పనుల నిమిత్తం వెళ్లి ఇంతవరకు ఇంటికి తిరిగి రాలేదని వారం నుంచి ఇంటికి రాకపోవడంతో బంధువుల ఇళ్ల వద్ద వెతికిన ఆచూకీ తెలియక పోవడంతో గురువారం అతని భార్య దేరంగుల సుజాత దమ్మపేట పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేసింది. సుజాత ఫిర్యాదు మేరకు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ద్విచక్రవాహన దొంగ అరెస్ట్

అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలో పార్క్ చేసి ఉంచిన ద్విచక్రవాహనాన్ని చోరీకి పాల్పడిన వ్యక్తిని పోలీస్‌లు గురువారం అరెస్టు చేశారు. ఈ మేరకు

ఎసఐ యయాతి రాజు నిందితున్ని మీడియా ముందు హాజరు పర్చి వివరాలు తెలిపారు. ఈనెల 19న పట్టణంలోని భద్రాచలం రోడ్‌లో పార్కు చేసిన హీరో హోండా స్పెండర్ ప్లస్ మోటార్ సైకిల్ ని గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారని ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసినారు. ఈ క్రమంలో బుధారం సాయంత్రం పోలీస్‌లు వాహన నుబాబు అనే వ్యక్తి అనుమానాస్పదంగా అట్టి దొంగలించబడిన మోటార్ సైకిల్ పై వస్తుండగా అతనిని పట్టుకొని విచారించగా అతడు నేరం ఒప్పుకున్నాడు. నిందితుడ్ని అరెస్టు చేసి దమ్మపేట మెజిస్ట్రేట్ ముందు రిమాండ్ నిమిత్తం తరలించినట్లు ఎసఐ తెలిపారు.

విద్యుత్ ఘాతంతో దుక్కి ఆవు మృతి

టేకులపల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

టేకులపల్లి మండలం మద్రాస్ తండా గ్రామపంచాయతీ కొండగలబోడు గ్రామానికి చెందిన రైతు జరుపుల రాంజీ తండ్రి హటియానాయక్ ఆవు వేసవికాలం కావడంతో రోజువారి లాగా మేతకు వెళ్లి భూక్య ఉమ్ల అనే రైతు చేను వద్ద విద్యుత్ ట్రాన్స్ఫారం సుమారు ఉదయం తొమ్మిది గంటల 52 నిమిషాలకు విద్యుత్ ఘాతంతో మృతి చెందినట్లు రైతు తెలిపారు దుక్కి దున్నే ఆవు ధర సుమారు 90 వేల రూపాయలు ఈ ఘటనతో జరుకుల రాంజీ కుటుంబ సభ్యులు బోరున ఏడుస్తూ ప్రభుత్వం నుండి విద్యుత్ సంస్థ ద్వారా తమకు నష్టపరిహారం కల్పించి తమని ఆదుకోవాలని వేడుకుంటున్నారు

ప్రతి ఒక్కరు సేవా దృక్పథం కలిగి ఉండాలి

దివ్యాంగులకు బియ్యం నిత్యవసర వస్తువులు పంపిణీ

కొత్తపల్లి జన్మదిన వేడుకలో ఎంఎల్ఏ వెంకట్రావు

చర్ల,ఏప్రెల్ 30,ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలని ఎంఎల్ ఏ వెంకట్రావు అన్నారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుకు మాజీ రైతుక్లబ్ చైర్మన్

కొత్తపల్లి రామాంజనేయులు 50వ జన్మదిన వేడుకలు ఆయన స్వగృహంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రసంగించారు.పది మంది దివ్యాంగులకు 20 వేల రూపాయల విలువైన బియ్యం నిత్యవసర వస్తువులను పంపిణీ చేసారు.మొదట కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేసారు.ఈ సందర్భంగా కొత్తపల్లికి పలువురు నేతలు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కొత్తపల్లి దంపతులను ఎంఎల్ ఏ సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళీ పొలిన లంకరాజు బ్రహ్మానందరెడ్డి ముమ్మనేని అరవింద్ ఎండి నవాబ్ పున్నం రామకృష్ణ గోగుబాక నాని కాకి అనీల్ పంజా రాజు తోటమల్ల రవి బోళ్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

అనసూయకు కలల ఇంటి సాకారం

ఇందిరమ్మ గృహంతో నిలిచిన ఆత్మగౌరవం

లబ్ధిదారిని సన్మానించిన అధికారులు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామంలో ఓ సాధారణ మహిళ జీవితంలో ఆనంద క్షణాలు మెరిశాయి. ఎన్నాళ్లుగానో ఎదురుచూసిన స్వంత ఇంటి కల, ప్రభుత్వ సహకారంతో నిజమైంది. ఐదు లక్షల రూపాయల వ్యయంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న చింతల అనసూయని గ్రామ సర్పంచ్ గుండి బాబురావు, ఎంపీడీవో జమలారెడ్డి సన్మానించడం గ్రామంలో ఆనంద వాతావరణాన్ని నెలకొల్పింది.ఇంటి తలుపు ముందు నిలబడి కళ్లలో ఆనందబాష్పాలతో అనసూయ కనిపించగా, అక్కడున్న ప్రతి ఒక్కరినీ ఆ క్షణం కదిలించింది. వాన గాలులకు తట్టుకోలేని పరిస్థితుల నుంచి, సురక్షి తమైన గృహంలోకి అడుగుపెట్టడం ఆమె జీవితంలో కొత్త ఆశలను నింపింది.ఈ సందర్భంగా సర్పంచ్ గుండి బాబురావు మాట్లాడుతూ, ఇందిరమ్మ గృహ పథకం పేదల జీవితాల్లో భరోసాను

నింపుతోంది. అనసూయ లాంటి వారు ఈ పథకంతో గౌరవప్రదమైన జీవితం ప్రారంభించడం సంతోషకరం. ప్రతి అర్హుడికి ఇల్లు కల్పించాలన్నదే మా లక్ష్య్ం" అని అన్నారు.ఎంపీడీవో జమలారెడ్డి మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమాలు నిజంగా గ్రామాల రూపురేఖలను మార్చుతున్నాయి. ప్రతి లబ్ధిదారు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకుని స్థిరమైన జీవితం నిర్మించుకోవాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఉదయ్ కిరణ్, ఉప సర్పంచ్ మహంకాళి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ సెక్రటరీ స్పందన ,తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

సూపర్వైజర్లు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలి

దుమ్ముగూడెం పిహెచ్సిని తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో రాహుల్

దుమ్ముగూడెం ప్రభాతవార్త: పిహెచ్సిల పరిధిలోని గిరిజన గ్రామాల్లో

ఉన్న గిరిజనులకు వైద్యం పరంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సూపర్వైజర్లు వారి విధులను సక్రమంగా నిర్వహించి గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు గురువారం దుమ్ముగూడెం మండలంలో పి ఓ పర్యటించి దుమ్ముగూడెం పీ హెచ్ సి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇండోర్ స్టేడియం చిన్న బండి రేవు గ్రామం వద్ద నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేడెడ్ పాఠశాలను ఆయన పరిశీలించారు ముందుగా దుమ్ముగూడెం పీహెచ్ఎని సందర్శించి పి హెచ్ సి కి వచ్చే రోగుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎండలు ముదురుతున్నందున గ్రామాలలోని ప్రజలు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉన్నందున పి హెచ్ సి లో సరిపడా

మందులు అందుబాటులో ఉంచుకోవాలని ముఖ్యంగా ఓఆర్ఎస్ పాకెట్లు తప్పనిసరిగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు పీహెచ్సీలలో నార్మల్ డెలివరీలు ఇంప్రూవ్మెంట్ అయ్యే విధంగా చూడాలని గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని డెలివరీ కోసం వచ్చే మహిళలకు సంబంధించిన పూర్తి వివరాలు రికార్డులో పొందుపరచాలని అన్నారు సూపర్వైజర్ల మానిటరింగ్ సక్రమంగా ఉండాలని వివిధ వ్యాధులతో పి హెచ్ సి కి వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది మర్యాదపూర్వకంగా ఉండి వారికి సరైన వైద్య చికిత్సలు అందించి సరిపడా మందులు అందజేయాలని తెలిపారు అనంతరం పీహెచ్ సి లోని వార్డులు ల్యాబ్ లు స్టోర్ రూమ్ లు పరిశీలించి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి పీహెచ్సీలో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం రెండు కోట్ల 23 లక్షల రూపాయలతో నిర్మాణం పూర్తయిన ఇండోర్ స్టేడియం మరియు 200 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా పాఠశాలలను ఆయన పరిశీలించి చుట్టూ ట్రావెలింగ్ సక్రమంగా చేయించాలని అలాగే వచ్చేనెలలో ప్రారంభమవుతున్నందున ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఏడిఎంహెచ్వో సైదులు, స్పెషల్ ఆఫీసర్ విజయలక్షి ్మ దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ డి ఇ హరీష్ హౌసింగ్ ఏఈ నితిన్ అగ్రికల్చర్ ఏవో నవీన్ కుమార్ డిప్యూటీ పిఎమ్ఓ పాయం శ్రీనివాస్ రావు ఆర్ ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో తొలి ఇందిరమ్మ ఇళ్లు పూర్తి

గృహ ప్రవేశంలో పాల్గొన్న సర్పంచి సామ్రాజ్యం

చర్ల, ఏప్రిల్ 30, (ప్రభాతవార్త):

చర్ల మేజర్ పంచాయతీ పరిధిలోని పాతచర్లలో పగిళ్ల హరితకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుంది.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు సత్యనారాయణ స్వామి వ్రతం చేసి నూతనంగా గృహ ప్రవేశం చేసారు.ఈ గృహప్రవేశ కార్యక్రమానికి మేజర్ పంచాయతి సర్పంచి

పూజారి సామ్రాజ్యం వల్లె శ్రీకాంత్ దంపతులు పాల్గొని కుటుంబ సభ్యులను ఆశీర్వదించి స్వామివారి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేజర్ పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తిచేసుకోవాలని కోరారు.

లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కళాశాలలో మే 03న టీఎస్ ఎప్ సెట్ మోడల్ పరీక్ష

భద్రాచలం, ప్రభాతవార్త: భద్రాచలంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల్లో మే 3న టీఎస్ ఎప్ సెట్ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు తెలిపారు. భద్రాచలంతో పాటు పరిసర ప్రాంత విద్యార్థుల కోసం ఈ ఆదివారం మోడల్ ఎప్ సెట్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఈ మోడల్ ఎప్ సెట్ పరీక్షలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలకు చెందిన 8374324410, 9866810122, 9666288170 నెంబర్ల ద్వారా సంప్రదించి కావలసిన సమాచారాన్ని తెలుసుకోవచ్చునని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యార్థుల కోసం లిటిల్ ఫ్లవర్స్ విద్య సంస్థ నిర్వహిస్తున్న ఈ మోడల్ ఎప్ సెట్ పరీక్షలో పాల్గొని విద్యార్థులు తమ అనుభవంతో పాటు ప్రావీణ్యాన్ని పెంపొందించుకోవాలని మాగంటి రమేష్ బాబు కోరారు పరీక్షలో పాల్గొనే విద్యార్థులు ఒక గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని కోరారు.

టీఎన్జీవో ఆధ్వర్యంలో శ్రీశ్రీ జయంతి వేడుకలు

భద్రాచలం, ప్రభాతవార్త: భద్రాచలంలో టిఎన్జీవోస్ డివిజన్ అధ్యక్షులు డెక్క నరసింహారావు, కార్యదర్శి గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో శ్రీరంగం

శ్రీనివాస్ (శ్రీశ్రీ) 116వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారు గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి, విప్లవ రచయిత మహాకవి శ్రీరంగం శ్రీనివాస్ అని, ఆరోజుల్లో ఒక సామాన్య మానవుడికి సైతం అర్థమయ్యే రీతిలో తనదైన శైలిలో తన కవితల్ని ప్రజల్లోనికి చొచ్చుకుపోయి, తద్వారా స్వాతంత్ర పోరాటానికి, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సిద్ధించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడే కవితల్ని రచించిన శ్రీశ్రీ సుపరిచితుడన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు లింగమూర్తి, బ్రహ్మారావు, అంజిబాబు, ప్రమోద్ శ్రీనివాస్, వెంకటేష్, అన్వర్ సతీష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నియోజకవర్గ సదస్సును జయప్రదం చేయాలి

బీఆర్ఎస్ నాయకులు కావూరి గోపి

భద్రాచలం,ప్రభాతవార్త: దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో నేడు జరిగే బీఆర్ఎస్ నియోజకవర్గ సదస్సును జయప్రదం చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు, భద్రాచలం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కావూరి గోపి అన్నారు. భద్రాచలంలో గురువారం జరిగిన బీఆర్ఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలం మండలంలో ఉన్నటువంటి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖలో ఈ సమావేశంలో పాల్గొనాలని తెలిపారు. నేడు అభయాంజనేయ స్వామి పార్కు వద్ద నుండి బైక్ ర్యాలీ ప్రారంభమవుతుందని కార్యకర్తలు బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.. ఈ సమావేశంలో పార్టీ నాయకులు రేపాక పూర్ణచంద్రరావు, సునీల్ పాల్గొన్నారు.

వేసవి సెలవుల్లో..పిల్లలు జర భద్రం..

ఆనందం మాటను పొంచి ఉన్న ప్రమాదం.

ఈతకు వెళ్లి ప్రమాదాల బారిన..

ఏటా పదుల సంఖ్యలో గాలిలో కలుస్తున్న ప్రాణాలు..

పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి..

ఏన్కూరు,ఏప్రిల్ 30, ప్రభాత వార్త :

వేసవి సెలవులు రాగానే పిల్లలలో ఎక్కడలేని సంతోషం కనిపిస్తుంది.ఈ సమయంలో వారు కాలక్షేపం కోసం చేసే ప నులు ఊహించని ప్రమాదాలకు దారితీస్తుంటాయి.విద్యార్థులకు పాఠశాల యాజమాన్యాలు సెలవులు ఇచ్చారు. ఇక వారి అల్లరికి హద్దే ఉండదు.ఈ సమయంలో తల్లిదండ్రులు..సంరక్షకులు మరింత జాగ్రత్త వహించాల్సిన అవ సరం ఉంది.సెలవుల్లో కొందరు బంధువుల ఇళ్లకు వెళితే..మరికొందరు సమ్మర్ క్యాంపుల్లో చేరిపోతారు.ఇంకొందరు ఇంట్లోనే ఉండి సందడి చేస్తుంటారు.అయితే ఈ సమయంలో తెలిసి తెలియక చేసే సరదా పనులు ప్రమాద భారి న పడ వేసే అవకాశం ఉంటుంది.వేసవి వచ్చిందంటే చాలు ఎక్కడో ఒకచోట సరదాగా ఈతక వెళ్లి నీట మునిగి మృ తి అనే సంఘటనలు చూస్తూనే ఉంటాము.ఎండలో సేద తీరేందుకు..సరదా కోసం చెరువుల్లో..కుంటల్లో.. కాలువ ల్లో..వాగులలో..నీరు కనిపిస్తే చాలు అందులోకి దిగుతుంటారు.దానిలోతు తెలియక ప్రమాద బారిన పడుతుంటా రు.రక్షించే క్రమంలో తోటి వారు ప్రమాదంలో పడతారు.అందుకే వేసవి సెలవుల్లో పిల్లల కదలికలపై తల్లి దండ్రులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలి..

చెరువుల్లో..కాలువల్లో..కుంటల్లో ఈతకు పంపించవద్దు.

పట్టణ ప్రాంతంలో ఉంటున్న వారు వారి పిల్లలను వేసవి సెలవుల్లో ఊర్లలోకి పంపిస్తుంటారు.అక్కడ వారు సరదా కోసం కాలువలు..చెరువులు..వాగులు..కుంటలోకి ఈతకు వెళ్లే అవకాశం ఎక్కువగా ఉంటుంది.ఎండ వేడిని తట్టు కోలేక కొందరు పెద్దలు వెళుతుంటే..వారి వెంట పిల్లలు కూడా వెళుతుంటారు.ప్రమాదవ శాత్తు నీట మునిగినప్పు డు వారిని కాపాడే ప్రయత్నంలో ఈత వచ్చిన వారు కూడా మృతి చెందిన సంఘటనలు చాలానే ఉన్నాయి.పిల్లలు ఎవరైనా ఈత నేర్చుకోవాలంటే నైపుణ్యం ఉన్న వారి వెంట పంపించాలి..లేదా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన స్విమ్మిం గ్ ఫూల్ లలో శిక్షణ ఇప్పించాలి.

సిపిఆర్ పై అవగాహన ఉండాలి..

ఈత వెళ్లి నీట మునిగిన వారిని సురక్షి తమైన ప్రదేశానికి తీసుకువచ్చి శ్వాస..పల్స్ లేకపోయినా సిపిఆర్ చేయా లి.చాతి భాగంలో ఒత్తిడి చేయాలి..నీరుఎక్కువగా మింగితే పొట్టపై నెమ్మదిగా ఒత్తుతూ..నీటిని కక్కించే ప్రయత్నం చేయాలి..నోటితో కృత్రిమ శ్వాస అందించాలి.అనంతరం వీలైనంత త్వరగా వైద్యుని వద్దకు తీసుకెళ్లాలి.

ఎండకు తీసుకోవలసిన జాగ్రత్తలు..

వేసవి ఎండ తీవ్రత పెరుగుతున్న క్రమంలో పిల్లలు ఇంట్లోనే ఉండేలా తల్లిదండ్రులు చూసుకోవాలి.నిరక్ష ్యం చేస్తే అ నారోగ్యం బారిన పడతారు.వాతావరణం వేడిగా ఉండడంతో పిల్లల శరీర ఉష్ణోగ్రత పెరగడం..శరీరంలోని నీరు త్వ రగా ఆవిరివడం వలన వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంటుంది.ఉదయం11:00 గంటల తర్వాత పిల్లలను బ యట తిరగనివ్వకూడదు.వారు ఆడుకోవడానికి ఉదయం..సాయంత్రం మాత్రమే అనుమతించాలి.పిల్లల ఆహార విషయములో సైతం పలు జాగ్రత్తలు పాటిం చాలి.పండ్ల రసాలు..తేలికపాటి ఆహార పదార్థాలు ఇవ్వాలి.అలాగే ఎ క్కువ నీటిని తాగేలా చూడాలి.వీలైనంత వరకు ఎక్కువ సమయం వారితో గడిపేందుకు ప్రయత్నించండి.

తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి.

నార బోయిన సంధ్య.ఎస్ఐ.

ఏన్కూరు.పిల్లలకు ఈత నేర్చుకోవడానికి ఆసక్తి ఉంటే ఎక్కడ సురక్షి తమో వివరించి ఈత వచ్చిన వారి సమక్షంలో నేర్చుకు నేలా త్ ల్లి ద్ం డ్రు లు ప్రోత్స హించాలి.పిల్లలు కలిసి సరదాగా వెళ్తామంటే నిలువరించాలి.ఎక్కడైనా పిల్లలు ఈత కోసం నీటి వనరుల దగ్గర కనిపిస్తే వారి కుటుంబ సభ్యులకు గాని..పోలీసులకు గాని సమాచారం తెలియ జేయా లి.తల్లిదండ్రులకు తెలియకుండా పిల్లలు బైకులను తీసుకువెళ్లి ప్రమాద బారిన పడే అవకాశం ఉంది.వాహనాల తాళాలు పిల్లలకు అందుబాటులో ఉంచుకో కుండా చూసుకోవాలి.పిల్లలు సరదా కోసం సెల్ ఫోన్ వాడుతుంటే.. వారిని గమనిస్తూ ఉండాలి.సైబర్ క్రైమ్..బెట్టింగ్ యాప్స్ లలో మోసపోయే అవకాశం ఉంది.సెలవుల్లో తల్లిదండ్రు లు పిల్లలు చేసే పనులను ఎప్పటికప్పుడు గమనిస్తూ..ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలి.

పంచాయితీ అభివృద్ధి పనులకు తీర్మానాలు

కారేపల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త

గ్రామపంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులకు,రాబోయే కాలంలో గ్రామపంచాయతీ అభివృద్ధికి పంచాయతీ పాలకవర్గం తీర్మానాలు చేయడం జరిగిందని గాదపాడు సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ అన్నారు. గాదెపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం పాలకవర్గ సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చిం చారు.గతంలో ఇచ్చినటువంటి బిల్లులు గ్రామపంచాయతీకి వచ్చినటువంటి నిధులు దేనికి ఎంత ఖర్చయ్యాయో పంచాయతీ కార్యదర్శి పాలకవర్గానికి వివరించారన్నారు.గ్రామ పంచాయతీ పరిధిలో జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు రాబోయే వర్షాకాలంలో నీరు ఎక్కడెక్కడ అయితే నిలువ ఉంటాయో ఆ ప్రదేశాలలో మట్టి నింపి వాటిని పూడ్చే విధంగా కొన్ని గ్రావెల్ రోడ్డులు పోసే విధంగా తీర్మానం చేశమన్నారుమ.99 రోజుల ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీలో స్వచ్ఛత వారోత్స వాలు నిర్వహణలో భాగంగా గ్రామపంచాయతీలోని వార్డులలో కూలీలను ఏర్పాటు

చేసి ప్రతి వార్డు వీధి కాలువలు ముళ్ళ చెట్లు శుభ్రం చేయించామన్నారూ. గాదేపాడు గ్రామంలో స్మశాన వాటికను వినియోగంలోకి తేవాలని,పా లకవర్గం స్మశాన వాటికను సందర్శించి దాని యొక్క మరమ్మత్తులను చేయాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు.ఈ యొక్క సమావేశానికి ఉపసర్పంచ్ నన్నెబోయిన ఉపేందర్ వార్డు మెంబర్లు భూక్యా వీరమ్మ భూక్య కిషన్ మానుకొండ జానకమ్మ భూక్య ధనలక్షి మ్మ కల్తీ నాగేశ్వరరావు ఉన్నాం ఉమా పంచాయతీ కార్యదర్శి వాంకుడోత్ కుమార్ గ్రామపంచాయతీసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదిలో మెరిసిన కవలలు

హర్షిత 584,హాసిని 581 మార్కులు

నర్సింహులపేట,ఏప్రిల్30 ప్రభాతవార్త

నర్సింహులపేట మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామానికి చెందిన కవలలు సోదరీమణులు పదవ తరగతి ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు గొట్టిముక్కల మోహన్‌రెడ్డికవిత దంపతుల కుమార్తెలైన హర్షిత 584/600,హాసిని 581/600 మార్కులు సాధించి మెరిశారు.చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి, క్రమశిక్షణతో సాధన చేయడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తల్లిదండ్రులు తెలిపారు.కవలలు ఇద్దరూ సమానంగా మెరుగైన మార్కులు సాధించడం విశేషం.ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు స్థానికులు వారిని అభినందించారు.భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు.

జ్ఞాన సూర్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డును అందుకున్న చెలిమల్ల గణేష్

నరసింహుల పేట ఏప్రిల్ 30 ప్రభాత వార్త

నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫౌండర్ ప్రెసిడెంట్ మంగళపల్లి హుస్సేన్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్స వాల సందర్భంగా గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మానవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల్లో సామాజిక సేవలు, సామాజిక కార్యకలాపాలు నిర్వహి స్తున్న వ్యక్తులను గుర్తించి వారికి "జ్ఞాన సూర్యుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అవార్డు"ను అందజేసి అత్యున్నత ప్రతిభ పురస్కారంతో సత్కరిం చారు.ఇందులో భాగంగా నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన చెలిమల్ల గణేష్ గత కొన్ని సంవత్స రాలుగా మండలంలో వివిధ కార్యక్రమా లను చురుకుగా నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై, ప్రతిక్షణం ప్రజా సంక్షేమం కోసం కృషి చేసినందుకు ఆయనను "జ్ఞాన సూర్యుడు బాబాసా హెబ్ అంబేద్కర్ అవార్డు"తో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న సామాజిక కార్యకర్తలను ప్రోత్స హించడం చాలా ముఖ్యమని,డా. బి.ఆర్.అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వం,న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ శ్రీనివాస రావు,డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్, ఎక్సైజ్ అడిషనల్ ఎస్పి రవి కిరణ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ల పిరయ్య, పొన్నాల యోగేందర్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర బీమా నాయక్, బి సి సంఘం ప్రెసిడెంట్ వేముల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కపిలగిరి కొండపై కనికరం లేదా .. ..

గుట్టపైకి ఘాట్ రోడ్డు లేక భక్తుల ఇబ్బందులు..

ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చెయ్యండి రామచంద్రా....

రేపు శ్రీ యోగానంద లక్ష్మీ నృరసింహ స్వామి కళ్యాణం

నర్సింహులపేట,ఏప్రిల్30 ప్రభాతవార్త

నర్సింహులపేట మండల కేంద్రంలోని కపిలగిరి కొండపై వెలసిన చెంచు లక్షి మ్మ,ఆదిలక్షి మ్మ సమేత శ్రీ లక్షీ మ్మనరసింహస్వామి ఆలయాన్ని కాకతీయుల కంటే ముందే చోళులు పరిపాలించిన సమయంలో శ్రీ కపిల మహాము నేశ్వరుడు అనే ముని కొండపైకి వచ్చి తన తపస్సు తో నరసింహస్వామి సైకత శిల్పాన్ని సృష్టించాడు.అప్పటి నుండి ఆ స్వామి వారి పేరు మీదనే నర్సింహులపేట గ్రామంగా నామకరణం జరిగింది. స్వామి వారి ఆలయ చరిత్ర కాకతీయుల కంటే ముందే చోళుల కాలంలో నిర్మించిన ఈ దేవాలయం నందు కపిల మహామునీశ్వరుడు తన తపస్సు తో సైకత శిల్పాన్ని సృష్టించాడు.అప్పటి నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తూ ప్రతి యేటా అధ్యయనోత్స వ బ్రహ్మోత్స వాలు అతి వైభవోపేతంగా నిర్వహించబడుతున్నాయి. రేపు స్వామివారి కళ్యాణం 29 నుండి ప్రారంభమైన అధ్యయనోత్స వ బ్రహ్మోత్స వాలు,1న ఎదుర్కోలు తిరు కళ్యాణోత్స వం,2న బలిహరణ సుదర్శన హోమం,3న పారువేట(బండ్లు తిరుగుట)4న చివరి రోజున చక్రస్నానం ఏకాంత సేవలతో పరిసమాప్తి జరుగును. గుట్టపైకి రోడ్డు సౌకర్యం లేక భక్తులకు ఇబ్బందులు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు ప్రభుత్వ హయాంలో గుట్టపైకి ఎక్కడానికి భక్తుల ఇబ్బందుల ఇబ్బందులను గ్రహించి చైర్మన్ కొత్త రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో దాతల నుండి సేకరించిన విరాళాలతో మెట్ల మార్గాన్ని నిర్మించారు.అప్పుడు భక్తులు బాగానే ఎక్కిన గాని ఇప్పటి పరిస్థితుల్లో అన్ని మెట్లను ఎక్కలేక రాను రాను భక్తుల రద్దీ తగ్గిపోయింది. అభివృద్ధి చేస్తే ఆదరణ పెరుగుతుంది గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రత్యేక నిధులు(ఎస్డిఎఫ్)ల మంజూరుతో టెండర్ పిలిచారు.

ప్రభుత్వ పాఠశాలలు బలపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

సర్పంచ్ యాకయ్య

నర్సింహులపేట,ఏప్రిల్30 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నర్సింహులపేట మండల సర్పంచ్ పెదమాముల యాకయ్య,పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట కృష్ణరెడ్డి అన్నారు.గురువారం నర్సింహులపేట ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులు నందిని, దర్శిని,అనూష వారి తల్లిదండ్రులు అశోక్,రమేష్,బిచ్చులను మేమె ంటో,శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ యాకయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట కృష్ణరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల ల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని సుశిక్షి తులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటారని అన్నారు.

జిల్లాలో రెడ్ క్రాస్ ప్రత్యేక సభ్యత్వ నమోదు

జిల్లా స్థాయి సమన్వయ కమిటీ ఏర్పాటు

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ అంకిత్ ఆదేశాల మేరకు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ సూచనల ప్రకారం జిల్లాలో రెడ్ క్రాస్ కార్యకలాపాలను బలోపేతం చేయడానికి ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థను మరింత బలోపేతం చేయడానికి జిల్లా స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. అదనపు కలెక్టర్ ని జిల్లా రెడ్ క్రాస్ శాఖ ఉపాధ్యక్షుడిగా, ప్రత్యేక అధికారిగా నియమించారు. జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి, జిల్లా కార్మిక అధికారి, జీఎం ఇండస్ట్రీస్‌లను సభ్యత్వ నమోదు డ్రైవ్‌కు నోడల్ అధికారులుగా నియమించారు. ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా ఐడిఓసీ పాల్వంచలో నమోదు కేంద్రం ఏర్పాటు చేయబడింది." ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమం మే 1, 2026 నుండి మే 31, 2026 వరకు నిర్వహించబడుతుంది.

సభ్యత్వ నమోదు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాలలో నిర్వహించబడుతుంది. ఈ కమిటీ జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచి, విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు చేపడుతుంది.జిల్లా ప్రజలు, యువత, స్వచ్ఛంద సేవా సంస్థలు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని రెడ్ క్రాస్ సేవలను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ గారు పిలుపునిచ్చారు. ఈ నమోదులో ఏమైనా సూచనలు, సలహాల కోసం ఓ యస్ డి సూపరింటెండెంట్, కలెక్టర్ కార్యాలయము, ఫోన్ నెం 9392919706

పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు సన్మానం...

కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి గురువారం పదవీ విరమణ పొందిన ఐదుగురు ఏఎస్ఐలు, ఒక హెడ్ కానిస్టేబుల్ ను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించడం జరిగింది. జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు వీరిని ఘనంగా సత్కరించారు. కొమరారం పోలీస్ స్టేషన్ లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బి.తాతారావు, డీఏఆర్ ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న టి.వెంకట్రావు, అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న టి.వెంకట సుబ్బారావు, ఇల్లందు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ అబ్దుల్ ఘని, డీఏఆర్ లో ఏఆర్ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న కొరసా నాగేశ్వరరావు, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు బి.శ్రీరామ్ పదవీ విరమణ పొందారు. పదవీ విరమణ పొందిన ఈ ఆరుగురు అధికారులను డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామితో పాటు ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,కార్యాలయ ఏవో మంజ్యా నాయక్,ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఇతర అధికారులు, పోలీసు అధికారుల సంఘం సభ్యులు శాలువాలతో, పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం

పోలీస్ శాఖలో వీరి అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మల్లయ్య స్వామి మాట్లాడుతూ... పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షి ంచారు.సుమారు 40 ఏళ్ల పైన పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం, యోగా, ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఆరుగురు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

ప్రజల ఆరోగ్య సంక్షేమానికి సింగరేణి కట్టుబడి ఉంది

గౌతంపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

రుద్రంపూర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ ప్రజల ఆరోగ్య సంక్షేమానికి కట్టుబడి ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో వీకేసీఎం ప్రాజెక్టు ప్రభావిత, పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా గౌతంపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరంలో వైద్య నిపుణులు గ్రామ ప్రజలకు రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులు అందజేశారు. అలాగే ఆరోగ్యంపై

అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ లలిత కుమారి , వీకేసీఎం ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహ రావు, గౌతంపూర్ గ్రామ సర్పంచ్ సపవాట్ కళ్యాణి, గ్రామ కార్యదర్శి శర్మిల, వెల్ఫేర్ ఆఫీసర్ విక్టర్, ఏఐటీయూసీ నాయకులు ఎం.ఆర్.కే ప్రసాద్, ఐఎన్టీయూసీ నాయకులు గోపు కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అధికారులకు పదవి విరమణ సన్మానం...

రుద్రంపూర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: కొత్తగూడెం ఏరియాలో ఏజీఎం (పర్సనల్)గా

విధులు నిర్వహిస్తున్న జి.వి. మోహన్‌రావు తో పాటు జీఎం కార్యాలయంలో ఫైనాన్స్ విభాగంలో క్యాషియర్ గా, డిప్యూటీ సూపరింటెండెంట్‌గా విశిష్ట సేవలందిస్తున్న సిదిరాల సత్యనారాయణలు గురువారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం షాలెం రాజు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ముక్కపాటి వెంకటేశ్వర్లు, (సిఎమ్ వో ఏ ఐ) అధ్యక్షులు నరసింహా రావు, ఏరియా ఇంజనీర్ కె. సూర్యనారాయణ రాజు, జీఎం ఐ ఆర్ పీఎం, ఏ జి ఎం (పర్సనల్) రాజేంద్ర ప్రసాద్, అంతోటి నాగేశ్వరరావు, ఎస్ సీ/ఎస్ టీ వెల్ఫేర్, జనరల్ సెక్రెటరీ, ఏఐటియుసి పిట్ సెక్రెటరీ సొజన్య, ఐఎన్టీయుసి పిట్ సెక్రెటరీ సాగర్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొని ఇద్దరు అధికారులను శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారి భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షి ంచారు.

కేటీఆర్‌ను కలిసిన కొట్టి వెంకటేశ్వర్లు...

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

రాష్ట్ర రాజధాని హైద రాబాద్ తెలంగాణ భవన్ లో బి.ఆర్.ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుతో కలిసి రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి , బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ నాయకులు కొట్టి వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... సభ్యత నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని, అలాగే పార్టీ కోసం కష్టపడే నాయకులను, కార్యకర్తలు మర్చిపోమని వారికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు..

పరంజ్యోతి మృతికి నివాళులర్పించిన కొత్వాల

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొత్తగూడెం మాజీ జడ్పీటీసీ సభ్యులు గిడ్డ పరంజ్యోతి రావు అనారోగ్యంతో మరణించారు. గురువారం చుంచుపల్లి మండలం 4ఇంక్లైన్ లోని పరంజ్యోతి స్వగృహంలోని ఆయన మృతదేహానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పరంజ్యోతి భార్య, కుమారుడు, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... పరంజ్యోతి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, జడ్పీటీసీ సభ్యునిగా ఆయన కొత్తగూడెం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కొత్వాల ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, రుద్రంపూర్ సర్పంచ్ క్లేసీ, కాంగ్రెస్ నాయకులు ఉమర్, జె. సునీల్, జె. రాజేశ్వరరావు, అచ్చా నాగరాజు, మాదా శ్రీరాములు, బైపల్లి శంకర్, ముగితె కరుణాకర్, బిచ్చు, బోడా గణేష్, వేపర్ల దుర్గ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్‌ను సీఎం చేసే వరకు అందరు శ్రమించాలి

పోలింగ్ బూతు స్థాయి నుండే కేసీఆర్ జైత్రయాత్ర మొదలు కావాలి

మాజీ మంత్రి వనమా పిలుపు

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ పోలింగ్ బూతు లెవెల్ ఏజెంట్ సన్నాహక సమావేశంలో పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. పార్టీ గౌరవ అధ్యక్షుడు కెసిఆర్ ఆదేశాల మేరకు, కేటీఆర్ సూచనలతో జిల్లా కార్యాలయంలో పోలింగ్ బూతు లెవెల్ సమావేశం నిర్వహించారని అన్నారు. పెద్ద ఎత్తున కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. మే నెల లో ఏదైతే శ్రీకారం జరగనుందో దాంట్లో నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని అన్నారు. ఇప్పుడు పోలింగ్ బూతు లెవెల్ ఏజెంటగా ఉంటారో చాలా యాక్టివ్ గా ఉండాలని ఓటర్లను గుర్తించాలని ముఖ్యంగా దొంగ ఓట్లను గుర్తించాలని త్వరలో శిక్షణ తరగతులు ఉంటాయని, చాలా జాగ్రత్తగా శిక్షణ తరగతులను అర్థం చేసుకొని ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని అనంతరం రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లోను జాగ్రత్తగా వ్యవహరించి దొంగ ఓట్లు, ఇంకా ఎక్కడా కూడా పోలింగ్ స్టేషన్ల వద్ద రిగ్గింగ్ జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలింగ్ బూతు ఏజెంట్ల పై ఉంటుందని అన్నారు. అంతేకాకుండా వివిధ రాష్ట్రాల్లో ఇటీవల లక్షల్లో దొంగ ఓట్లను తొలగించారని మన రాష్ట్రంలో మన నియోజకవర్గంలో కూడా దొంగ ఓట్లకు తావు లేకుండా చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టణ, మండల నాయకులు, సర్పంచులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, తాజా, మాజీ ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, బూతు లెవెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాగమయి

పెనుబల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గంగదేవిపాడు గ్రామంలో, తుమ్మలపల్లి గ్రామాలలో గురువారం జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. గంగదేవిపాడు గ్రామంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కాకా రామారావు కుమారుడు వరుడు సాజిత్ వధువు సాయి శ్రావణి వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. గంగదేవి పాడు గ్రామంలో బన్నే వెంకటేశ్వరరావు కుమారుడు రమేష్ మోనిక వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. గంగదేవి పాడు గ్రామంలో బానోత్ కృష్ణ కుమారుడు వేణుగోపాల్ లక్ష్మీ మమత వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే గ్రామం లో కొర్ర శ్రీను, దేవి కుమారుడు నవీన్ పావని వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అదే గ్రామం లో కే.శే. మాలోత్ కృష్ణ దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొని

వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తుమ్మలపల్లి గ్రామం లో ఆంబోజి గోపి కుమార్తె లు చి. శరని, సలోని ఓణీ ల అలంకరణ వేడుక కార్యక్రమం లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, ఎఎంసి వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, గంగదేవి పాడు గ్రామ సర్పంచ్ రాధాకృష్ణ, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పోట్లపల్లి వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి గ్రామ సర్పంచ్, పెనుబల్లి మండలం, గంగదేవి పాడు, తుమ్మలపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

నూతన కలెక్టర్‌ను కలిసిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు

కల్లూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన దివాకర్ టి.ఎస్., ఐ ఏ ఎస్ ని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహాసభ అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, మాజీ అధ్యక్షులు వనమా వేణుగోపాల్ రావు (సూరి) , ప్రధాన కార్యదర్శులు వనమా కిరణ్, గోళ్ళ రాధాకృష్ణమూర్తి , ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వరరావు, జవ్వాజి వీరాంజనేయులు పాల్గొన్నారు. వీరితో పాటు స్టేట్ కౌన్సిల్ సభ్యులు, చింతకాని మండల అధ్యక్షులు నాగబండి వెంకటనారాయణ, రఘునాథపాలెం మండల అధ్యక్షులు మల్లికార్జునరావు, మధిర మండల సెక్రెటరీ కాజా చక్రధర్, జిల్లా సభ్యులు ధనుంజయరావు, రామకృష్ణ, చెడే రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొని కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ తో జరిగిన ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ఆర్యవైశ్యులకు సమగ్రంగా అందేలా చర్యలు తీసుకోవాలని వినతి వ్యక్తం చేశారు. అదేవిధంగా సమాజ అభివృద్ధి కోసం ఆర్యవైశ్య మహాసభ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు మీ ఆశీస్సులు, మార్గదర్శనం, సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంలో కలెక్టర్ ని హృదయపూర్వకంగా అభినందిస్తూ, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆశీస్సులు మీకు, మీ కుటుంబ సభ్యులకు, అలాగే సమస్త ప్రజానీకానికి కలగాలని ప్రార్థించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచెయ్యాలి

పంచాయితీ సర్పంచులు సమస్యలను గుర్తించి అధికారులకు తెలియపరచాలి

ఎండాకాలంతో త్రాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

నిధుల సమస్య లేకుండా చూస్తాంఎంఎల్ ఏ వెంకట్రావు

చర్ల,ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

అధికారులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు సమిష్టి కృషితో మండలంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచెయ్యాలని ఎంఎల్ ఏ వెంకట్రావు అన్నారు.గురువారం స్థానిక రైతువేదికలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజులు కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి అధికారులు సర్పంచులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఎండాకాలంలో పట్టణ ప్రాంతంతోపాటు మారుమూల గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్ డ్యూఎస్ అధికారులకు సూచించారు.మండలంలో ఎన్ని ఇందిరమ్మ ఇళ్లులు మంజూరు అయ్యాయి వాటిలో ఎన్ని పూర్తి అయ్యాయి ఇంకా ఏఏ దశలో ఇంటి నిర్మాణాలు ఉన్నాయని ఏఈలను అడిగితెలుసుకున్నారు.త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూడాలని లబ్ధిదారులకు బిల్లుల మంజూరు జాప్యం జరిగితే సంభందిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషిచేస్తా అన్నారు.రబి సీజన్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎన్ని ఏర్పాటు చేసారు.ఎంత ధాన్యం కొన్నారని ఏవో లావణ్యను అడిగారు.16 కేంద్రాలు

ఏర్పాటు చేసామని తెలపగా రోజు రైతులు పొన్ చేస్తున్నారని కొనుగోలులో ఎటువంటి సమస్య లేకుండా చూడాలని అవసరం ఉన్నన్ని గన్నీ బ్యాగులు రైతులకు అందజేయాలని సూచించారు.గన్నీ బ్యాగుల సమస్య ఉంటే జేసి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్య పరిస్కరిస్తానని రైతుల నుండి సమస్య తలెత్త వద్దని సూచించారు.విద్యుత్ పంచాయతీ రాజ్ ఐకేపి వెలుగు అంగన్ వాడీలకు సంబందించి సంభందిత అధికారులతో మాట్లాడి ఏఏ సమస్యలు ఉన్నాయి తెలుసుకొని పరిష్కార మార్గాలు సూచించారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులు అందరూ తమ తమ పంచాయితీలలో సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని లేదంటే తన దృష్టికి తేవాలని సూచించారు.మొదట 50 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్షి చెక్కులను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసరావు ఎంపిడివో ఈదయ్య ఏఎంసి చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు ఆత్మకమిటి చైర్మన్ ఇందల బుచ్చిబాబు మేజర్ పంచాయతీ సర్పంచి సామ్రాజ్యం ఆర్ డ్యూ ఎస్ డిఈ రవితేజ ఏడి ప్రభాకర్ రావు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

మే 3 హిందూ సమ్మేళనం విజయవంతానికి భారీగా తరలిరండి

హిందూ సమ్మేళనం ఉత్సవ కమిటీ అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్

భద్రాచలం,ప్రభాతవార్త: భద్రాచలం జూనియర్ కళాశాల మైదానంలో మే 3 ఆదివారం సాయంత్రం జరగనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి భద్రాచలం, సారపాక, దుమ్ముగూడెం పరిసర ప్రాంత ప్రజలు ప్రాంతాల నుండి హిందూ బంధువులు అశేష సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో గురువారం భద్రాచలం పట్టణంలోని తెలంగాణ టూరిజం హోటల్ లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో హిందూ సమ్మేళనం ఉత్సవ కమిటీ అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్‌గడప లోపల కులం గడప దాటితే మనమంతా హిందువులం అనే నినాదంతో ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజంలో ఉన్న భేదాలను పక్కన పెట్టి, ఐక్యంగా నిలబడే సందేశాన్ని ప్రతి ఇంటికీ చేర్చడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఈ సమ్మేళనం

చారిత్రాత్మకంగా నిలవాలని ఆకాంక్షించారు. అలానే చిన్న అరుణాచలం వ్యవస్థాపకులు శివనాగస్వామి మాట్లాడుతూ హిందూ సమాజంలో ఐక్యతను పెంపొందించడం, ధార్మిక సాంస్కృతిక విలువలను రక్షించడం ఈ సమ్మేళనం ముఖ్య ఉద్దేశమని వివరించారు. భిన్నతలు ఉన్నా మనమంతా ఒకటే అన్న భావనతో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ మహా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం భద్రాచలం నగర ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం.వి. సుబ్రహ్మణ్యం, కోశాధికారి నాగభూషణ పాల్గొన్నారు.

త్వరలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 30:



ప్రతి పేద కుటుంబానికి సంక్షేమం, అభివృద్ధి పథకాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. జూలూరుపాడు గ్రామపంచాయతీ పరిధిలోని న్యూ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారు పత్తిపాటి శ్రీలత నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటిని గురువారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు గృహప్రవేశం సందర్భంగా పేద కుటుంబానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం ప్రధాన లక్ష్యమని అన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత గత పాలకులు పేదల పట్ల నిరక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. గత పదేళ్ల పాలనలో పేద కుటుంబానికి ఒక్క ఇల్లు కూడా ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను కష్టాల పాల్జేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని, త్వరలో రెండవ విడత ఇళ్లను కూడా మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో మొదటి విడతగా ఐదు వేల ఇల్లు మంజూరు చేసినట్లు తెలిపారు. దీంతోపాటు మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేసే విధంగా చర్యలు తీసుకొని ప్రభుత్వం హామీని నిలబెట్టుకుందని తెలిపారు. దీంతో పాటు నిరుపేద కుటుంబాలకు గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్తును అందించడం జరుగుతుందని, అంతేగాక కొత్తగా పేద కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేసిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. వీటితోపాటు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ పథకాలను అర్హులైన పేదలకు అందజేస్తూ అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం కూడా ప్రత్యేక దృష్టి సారించి పలు అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఖాదర్ మియా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, నాయకులు దుద్దుకూరు మధుసూదన్ రావు, నర్వనేని పుల్లారావు, వేల్పుల నరసింహారావు, గోపు రామకృష్ణ, హాలావత్ రఘు, వాంకుడోత్ వెంకన్న, పణితి వెంకటేశ్వర్లు, మెంతుల కృష్ణ పాల్గొన్నారు.

చర్ల సీహెచ్‌సీలో ఆరు నెలల్లో 100 శస్త్రచికిత్సలు...

స్థానిక గిరిజనులకు వరంగా మారిన ప్రభుత్వాసుపత్రి

కొత్తగూడెం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిసర ప్రాంతాలకు వైద్య సేవల్లో కీలకమైన చర్ల ప్రభుత్వ ఆసుపత్రి గత ఆరు నెలల్లో 100 ట్యూబెక్టమీ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించి మరో మైలురాయిని సాధించింది. గతంలో చర్ల ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ లేకపోవడంతో ట్యూబెక్టమీ వంటి శస్త్రచికిత్సల కోసం రోగులు 56 కోలోమీటర్ల దూరంలోని ఏరియా ఆసుపత్రి భద్రాచలం వరకు వెళ్లాల్సి వచ్చేది. దీంతో రోగులపై ఆర్థిక భారం, శారీరక ఇబ్బందులు అధికంగా ఉండేవి. ప్రస్తుతం సిజేరియన్ వంటి ప్రధాన శస్త్రచికిత్సలతో పాటు అత్యాధునిక టిఫా స్కానింగ్ సేవలు కూడా అందుబాటులోకి రావడం గమనార్హం. భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సూచన మేరకు అప్పటి జిల్లా కలెక్టర్ శ్రీ జితేశ్ పాటిల్ ప్రత్యేక దృష్టి సారించి ఆరు నెలల క్రితం చర్ల ఆసుపత్రిలో నూతన ఆపరేషన్ థియేటర్‌ను ఏర్పాటు చేసి అవసరమైన పరికరాలు సమకూర్చారు. అలాగే మాతృ సేవలకు అవసరమైన ప్రసూతి, పిల్లల, మత్తు వైద్య నిపుణులను నియమించారు. దీంతో స్థానికంగా అన్ని వైద్య సేవలు అందుబాటులోకి వచ్చి గిరిజన ప్రాంతాల ప్రజలకు పెద్ద ఊరట లభించింది.

జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి

ప్రస్తుతం జిల్లా కలెక్టర్ అంకిత్ చర్ల ఆసుపత్రిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇటీవలే ఒక రేడియాలజిస్ట్ వైద్య నిపుణురాలిని నియమించారు. అలాగే అత్యవసర సేవలు నిరంతరంగా అందుబాటులో ఉండేలా ముగ్గురు ఎంబీబీఎస్ వైద్యులు, ముగ్గురు శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేశారు.

మరింత విస్తృత సేవల దిశగా కృషి : డీసీహెచ్ఎస్ రవి బాబు

డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ నేతృత్వంలో భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు మద్దతుతో మరింత విస్తృత వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా 100 ట్యూబెక్టమీ శస్త్రచికిత్సల మైలురాయి సాధించినందుకు చర్ల ఆసుపత్రి వైద్య బృందం డా. కె. శ్రావణి, డా. కె. శివ రామకృష్ణ ప్రసాద్ మరియు ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని అభినందించారు. అవసరమైన మద్దతు అందించిన జిల్లా కలెక్టర్ శ్రీ అంకిత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఓపీ గదుల ఏర్పాటు, పరికరాల మంజూరు చేసిన ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపారు. చర్లలో నిర్మాణంలో ఉన్న 30 పడకల నూతన భవనం పూర్తయిన తర్వాత మరింత మెరుగైన వైద్య సేవలు అందించగలమని పేర్కొన్నారు.

హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు...

చర్ల ఆసుపత్రిలో అందుతున్న సేవల పట్ల జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రతి చిన్న అవసరానికీ భద్రాచలం వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ అవసరం లేకపోవడం సంతోషకరమని తెలిపారు. ముఖ్యంగా గర్భిణి మహిళలకు చర్ల ఆసుపత్రి ఎంతో అనుకూలంగా మారిందని, దీంతో ఆర్థిక భారం మాత్రమే కాకుండా ప్రయాణ ఇబ్బందులు కూడా గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి...

పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ డిస్ట్రిబ్యుటర్స్‌తో కలెక్టర్ సమీక్షా

కొత్తగూడెం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో తలెత్తున్నటువంటి పెట్రోల్, డిజిల్ లబ్యత గురించి గురువారం కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ పెట్రోల్ బంక్ యజమానులతో, ఎల్పీజీ డిస్ట్రిబ్యుటర్స్ తో సమీక్షా సమవేషము నిర్వహించారు. సదరు పెట్రోల్ బంక్ యజమానులతో ప్రజలు పడుతున్నటువంటి అవస్థలను కలెక్టర్ తెలియచేసారు. పెట్రోల్ బంక్ లు నిర్వాహకులు ప్రజలకు అన్ని వేళల అందుబాటులో ఉండి డిజిల్, పెట్రోల్ ఎల్పీజీ అందివ్వాలని తెలియ చేసారు. చమురు కంపెనీ ల నుండి ఉత్పత్తులు సకాలము లో ఇండెంట్ లు పెట్టి ముందోస్తూగా పెట్రోల్ డిజిల్ బంక్లలో సమృద్ధిగా ఉంచుకోవాలని సూచించారు. చమురు కంపెనీ లకు సంబందించిన బీపీసీఎల్, ఐఒసీఎల్ సేల్స్ ఆఫీసర్లు ఈ సమావేశానికి హాజరు కాగ హెచ్పీసీఎల్ సేల్స్ ఆఫీసర్ సమావేశానికి హాజరు కానందుకు సరియైన వివరములు తెలియలేదని వారు రానందుకు కారణాలు అడిగారు. పెట్రోల్ బంక్ నిర్వాహకులు వారు తాము ఇండెంట్ లు పెట్టిన కూడా చమురు కంపెనీ లు సకాలము లో పెట్రోల్, డిజిల్ పంపిణీ చెయ్యట్లేదు అని తెలియ చేసారు. పెట్రోల్ బంక్ నిర్వాహకులు వారు పెట్టిన ఇండెంట్ లను నిర్వాహకులకు తెలియ కుండానే ఇండెంట్ లను రద్దు చేసి మరల కొత్తవి పెట్టమంటున్నారని దీనివల్ల వారికి పెట్రోల్ ఉత్పత్తులు సకాలములో అందట్లేదు అని తెలియ చేసారు. కలెక్టర్ ఈ వివరాలు అన్ని తెలుసుకుని ప్రజలందరికి పెట్రోల్ ఉత్పత్తులు నిత్యవసరాలకు, వ్యవసాయ అవసరాలకు, పరిశ్రమల అవసరాలకు ఆటంకము లేకుండా అందచేయాలనీ, ఈ ఉత్పత్తులు బ్లాకు మార్కెటింగ్ కాని, అక్రమముగా అధిక రేట్లకు అమ్మడముకాని చేయరాదని హెచ్చరించారు, ఎవరైనా ప్రజలకు ఇబ్బంది కలిగించే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసిన ఛో చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లకు, స్ట్రిబ్యుటర్స్ ని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ.ప్రేం కుమార్ పాల్గొన్నారు.

అన్ని కేంద్రాల్లో ఎర్రజెండా రెపరెపలాడాలి

మే డే పోరాట స్ఫూర్తితో కార్మిక లోకం ఐక్యం కావాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా

కొత్తగూడెం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

మే డే పోరాట స్ఫూర్తితో కార్మిక లోకం అంతా ఐక్యం కావాలని, జిల్లావ్యాప్తంగా ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. గురువారం కొత్తగూడెంలోని సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మే 1వ తేదీన జిల్లాలోని కార్మిక క్షేత్రాలు, శ్రామిక అడ్డాలు, బస్తీలు, గ్రామాలు, పార్టీ, యూనియన్ కార్యాలయాలతో పాటు సింగరేణి బొగ్గుగనుల పరిధిలో ఎర్రజెండాను ఎగురవేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎనిమిది గంటల పనిదినం కోసం చికాగో నగర వీధుల్లో కార్మికులు చిందించిన రక్తం వృధా కాలేదని, ఆ పోరాట ఫలితమే నేడు కార్మికులు అనుభవిస్తున్న హక్కులని గుర్తు చేశారు. పెట్టుబడిదారీ వర్గాల అణచివేతను ఎదిరించి, శ్రమశక్తి విలువను ప్రపంచానికి చాటిచెప్పిన రోజు మే డే అని కొనియాడారు. 1886లో అమెరికాలోని చికాగోలో కార్మికులు చేసిన ఆందోళనలు ప్రపంచ చరిత్రనే మార్చివేశాయని, నాటి పోరాట స్ఫూర్తి నేటికీ శ్రామిక వర్గానికి దిశానిర్దేశం చేస్తోందని అన్నారు. గాలి, నీరు లేని చీకటి గనుల్లో పనిచేసే బొగ్గు గని కార్మికుల నుండి, ఎండనక వాననక రెక్కలు ముక్కలు చేసుకునే వ్యవసాయ కూలీల వరకు అందరికీ మే డే ఒక ఆత్మగౌరవ ప్రతీక అని పేర్కొన్నారు. ప్రస్తుత తరుణంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తూ, యజమానులకు కొమ్ముకాస్తోందని ఆయన విమర్శించారు. కష్టజీవుల హక్కులను కాలరాసే ఏ శక్తినైనా ఎర్రజెండా ముందు తలవంచాల్సిందేనని హెచ్చరించారు. కార్మికుల మధ్య చీలికలు తెచ్చే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి, సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయని, వాటిని తిప్పికొట్టేందుకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. బానిసత్వం నుండి విముక్తి పొంది, గౌరవప్రదమైన జీవితం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి గ్రామంలోనూ, ప్రతి పని ప్రదేశంలోనూ మే డే వేడుకలను నిర్వహించి, ర్యాలీలు, సదస్సుల ద్వారా కార్మికులను చైతన్యపరచాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కార్మిక హక్కుల రక్షణ కోసం సిపిఐ నిరంతరం పోరాడుతుందని, ఈ మే డే వేడుకలు ఆ పోరాటాలకు పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు. సమావేశంలో నాయకులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్, కందుల భాస్కర్, గొనె మణి తదితరులు పాల్గొన్నారు.

చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

పరంజ్యోతిరావు అకాల మరణం అత్యంత బాధాకరం

రుద్రంపూర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి గిడ్ల పరంజ్యోతిరావు అకాల మరణం అత్యంత బాధాకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పరంజ్యోతిరావు మరణవార్త తెలిసిన వెంటనే సాబీర్ పాషా ఆయన నివాసానికి చేరుకుని, మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరంజ్యోతిరావు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండేవారని, నిరంతరం ప్రజల కోసం పరితపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మాజీ జెడ్పిటిసిగా ఆయన అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని, ఆయన మరణం రాజకీయంగా, సామాజికంగా ఒక పెద్ద శూన్యాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, శోకతప్త హృదయంతో ఉన్న వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రుద్రంపూర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి గిడ్ల పరంజ్యోతిరావు అకాల మరణం అత్యంత బాధాకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పరంజ్యోతిరావు మరణవార్త తెలిసిన వెంటనే సాబీర్ పాషా ఆయన నివాసానికి చేరుకుని, మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరంజ్యోతిరావు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండేవారని, నిరంతరం ప్రజల కోసం పరితపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మాజీ జెడ్పిటిసిగా ఆయన అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని, ఆయన మరణం రాజకీయంగా, సామాజికంగా ఒక పెద్ద శూన్యాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, శోకతప్త హృదయంతో ఉన్న వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ప్రిన్సిపాల్‌కు సన్మానం...

రుద్రంపూర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

మండలంలోని ధనబాద్ గ్రామ పంచాయతి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకుల ఆధ్వర్యంలో సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ప్రిన్సిపాల్‌ను గురువారం సన్మానించారు. బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 100 శాతం ఫలితాలు సాధించడం అభినందనీయమని చెప్పారు. సెంట్ జోసెఫ్ హై స్కూల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డిని శాలువా కప్పి సన్మానించడం జరిగినది.

మే 3న జరిగే నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి

2762 మంది విద్యార్థులకు 7 పరీక్షా కేంద్రాలు సిద్ధం

పరీక్షా కేంద్రాల గేట్లు మధ్యాహ్నం 1:30కు మూసివేత, అనంతరం ప్రవేశం లేదు

నీట్ పరీక్ష నిర్వహణపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

ఖమ్మం ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 3న నిర్వహించనున్న నీట్ యూజీ ప్రవేశ పరీక్షను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాంబరాజు తో కలిసి కలెక్టరేట్‌లో నీట్ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లా పరిధిలో మే 3న నిర్వహించే నీట్ యూజీ పరీక్షకు మొత్తం 2,762 మంది విద్యార్థులు హాజరుకానుండగా, 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించినట్లు పేర్కొన్నారు.పరీక్షకు ఒక రోజు ముందే అన్ని కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.మే 3న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 130 గంటల వరకు మాత్రమే విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారని, మధ్యాహ్నం 130 గంటలకు గేట్లు మూసివేస్తారని తెలిపారు. విద్యార్థులు 140 గంటల లోపు తమ డాక్యుమెంట్ వెరిఫికేషన్ (ఐ కార్డ్ పరిశీలన) పూర్తి చేసుకుని పరీక్షా మందిరంలో ప్రవేశించాలని సూచించారు.నీట్ పరీక్ష మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించ బడుతుందని తెలిపారు. విద్యార్థులు నిషేధిత వస్తువులు, స్మార్ట్ వాచ్‌లు, ఆభరణాలు ధరించకూడదని, ఫుల్ హ్యాండ్స్ షర్టులు ధరించరాదని సూచించారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా 2 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, 1 పోస్ట్‌కార్డ్ సైజు ఫోటో, సరైన గుర్తింపు కార్డు తీసుకుని రావాలని తెలిపారు.ఈ సమావేశంలో నీట్ జిల్లా నోడల్ అధికారి నరేంద్ర కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాల్వొడ్డు తీగలవంతెన నిర్మాణ పనులు వేగవంతంగా విస్తరించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

మున్నేరు రిటైనింగ్ వాల్ ఇరువైపులా నిర్మాణం సకాలంలో నాణ్యతతో పనులు జరగాలి

మున్నేరు కేబుల్ బ్రిడ్జ్, రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను ఆకస్మికంగా తనిఖీ

భూ నిర్వాసితులకు కేటాయించే వెంచర్ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

ఖమ్మం మున్నేరు నది పై చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు.గురువారం ఖమ్మం కేంద్రంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, కాల్వొడ్డు తీగల వంతెన పనులు, మున్నేరు భూ నిర్వాసితుల కోసం ఏర్పాటు చేస్తున్న లేఔట్ వెంచర్ పురోగతి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్నేరు నది పై ఉన్న రాజీవ్ గృహకల్ప, రంగనాయక గుట్ట, ప్రకాష్ నగర్ చెక్ డ్యాం లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ..నిపుణుల కమిటీ చేసిన డిజైన్ ల ప్రకారం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు



అందించేలా రైతులతో చర్చలు జరపాలని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పనులు జరగాలని అన్నారు. బైపాస్ నుంచి తీగల వంతెన వరకు మున్నేరు రిటైనింగ్ వాల్ ఎడమ, కుడి వైపుల పనులు పూర్తవ్వాలని, చిన్న, చిన్న గ్యాప్ లు కూడా ఉండకూడదని స్పష్టం చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, .మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ వెంచర్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, వెంచర్ కు ప్రధాన రహదారి, అంతర్గత రోడ్డు, నగరంకు సులుభతరం చేసే విధమంగా ఓవర్ నిర్మాణం, ప్రత్యేకంగా కల్పించే వసతులతో ప్రత్యేక వెంచర్ తో భూ విలువ పెరిగి చుట్టు ప్రక్కల విస్తృతంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఖమ్మం నగరంలో మున్నేరు పై నిర్మించే కేబుల్ బ్రిడ్జి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, నిర్దిత గడువులోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే నిర్మాణపనులు వేగంగా విస్తరించాలని అన్నారు. తీగలవంతెన నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్ట పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్ బీ ఎస్ఇ యాకుబ్, ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, మిషన్ భగీరథ అధికారులు వాణి, పుష్పలత, ఆర్డీఓ శ్రీనివాస్, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహసీల్దార్లు జయచందర్, వినయేందర్ రెడ్డి, టి.ఎన్.ఓ.ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఏఎస్సై, సిబ్బందికి సన్మానం...

కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో పరిధిలో విధులు నిర్వహిస్తూ బదిలీ అయినా ఎస్సై తో పాటు ఇద్దరు సిబ్బందికి సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా వేరువేరు పోలీస్ స్టేషన్ లకు బదిలీ అయిన ఏఎస్సై ఆనంద్, హెడ్ కానిస్టేబుళ్లు ఘనీ, భీమా లు చేసిన సేవలను కొనియాడారు. వారికి శాలువా కప్పి సత్కరించి వీడ్కోలు పలికారు. వీరు నిబద్ధతతో విధులు నిర్వహించి పోలీస్ స్టేషన్కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని, భవిష్యత్తులో కూడా వీరు ఇలానే విధులు నిర్వహిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షి ంచారు.

గాలిదుమారం బీభత్సము

చుంచుపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రం సమీపంలోని చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో గురువారం రాత్రి గాలి దుమారం బీభత్సము సృష్టించింది. జీవీ మాల్ పక్కన ఉన్న స్థలంలో వాహనాలు పార్కింగ్ చేస్తారు. ఐతే ఈ గాలి దుమారానికి జీవీ మాల్ ముందు ఏర్పాటు చేసిన లైటింగ్ బోర్డు ఒక్కసారిగా గాలికి ఎగిరి వచ్చి కారుపై పడటంతో కారు డామేజ్ అయింది. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.

రేవంత్ రెడ్డి పాలన పోవాలి కెసిఆర్ ప్రభుత్వం రావాలి

నేడు దుమ్ముగూడెంలో జరిగే డివిజన స్థాయి జనరల్ బాడీ సమావేశానికి తరలిరండి

బిఆర్ఎస్ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణ

దుమ్ముగూడెం ప్రభాతవార్త: పచ్చని తెలంగాణా రాష్ట్రంలో అబద్ధాలు చెప్పి,అమలుకు నోచుకోని వాగ్దానాలతో ప్రజలను మోసం చేసి గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని రాష్ట్రప్రజలంతా రేవంత్ రెడ్డి దుర్మార్గ పాలనను ఓటు ద్వారా అంతం చేయడానికి సిద్ధంగా ఉన్నారని మళ్ళీ ముఖ్యమంత్రిగా కెసిఆర్ ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంత వరకు ప్రజల పక్షాన పోరాటాలను ఉధృతం చేస్తామని బి.ఆర్.ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానె రామకృష్ణ లు అన్నారు గురువారం లక్ష్మీ ంనగరం లో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు గ్రామ స్థాయినుండి పార్టీ కమిటీలను ఏర్పాటు చేసుకునే దిశగా డివిజన్ స్థాయిలో,మండల స్థాయిలో జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించి పార్టీ బలోపేతం చేయనున్నట్లు తెలిపారు ఈ క్రమంలో మే 1 వ తేదీన లక్ష్మీనగరం లో జరగనున్న బి ఆర్ ఎస్ పార్టీ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో ఆ పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు కో కన్వీనర్ ఎండి జానీ పాషా

మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి సర్పంచ్ మడకం.జోగయ్య నాయకులు దామెర్ల శ్రీనివాస్ మడకం రామారావు లంక శివ తంతరపల్లి వెంకటేశ్వర్లు రావులపల్లి పృధ్వి పాండ్ర రాంబాబు జిలకరగంగరాజు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ పోలీస్ సిబ్బందికీ వీడ్కోలు

పినపాక, ప్రభాతవార్త, ఏప్రిల్ 30:

మండల పరిధిలోని ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ దిలీప్ కుమార్,కానిస్టేబుల్ సారయ్యలకు సాధారణ బదిలీల నేపథ్యంలో తోటి సిబ్బంది స్నేహపూర్వకంగా వీడ్కోలు పలికారు.దిలీప్ కుమార్‌ను కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు, సారయ్యను భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వరరావు,ఎస్సై సురేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇద్దరూ తమ సేవా కాలంలో క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించి స్టేషన్‌కు మంచి పేరు తీసుకొచ్చారని

కొనియాడారు. భవిష్యత్తులో ప్రజలకు సేవలు అందించాలని అయన ఆకాంక్షి ంచారు.కార్యక్రమంలో సహచరులు వారికి శుభాకాంక్షలు తెలుపుతూ జ్ఞాపికలు అందజేశారు.

మంచి నీటి ట్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 30:

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం మణుగూరు మండలంలోని అరుంధతి నగర్ లో నూతనం గా నిర్మించిన 60 వేల లీటర్ల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ను ప్రారంభించారు. ఈ ట్యాంక్ ద్వారా సుమారు 130 కుటుంబాలకు స్వచ్ఛమైన మంచినీటి సదుపాయం కలిగే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఆర్ఐ గోపి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మరియు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, విప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు, ఉప సర్పంచ్ గోరంట్ల కనకయ్య, వార్డు సభ్యులు

కృష్ణవేణి, రహీం పాషా, కొల పిన్ని మానస, డీసీసీ జనరల్ సెక్రెటరీ పోలమూరి రాజు, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస రెడ్డి, గణేష్ రెడ్డి, 14 టైర్ అధ్యక్షులు దుగ్గం పూడి ఈశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, తిరుమలేష్ , కే అప్పారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నెల్లిపాక పాఠశాలలో మెరిసిన ఆణిముత్యాలు

నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు

విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినంధించిన సర్పంచ్

అశ్వాపురం,ప్రభాతవార్త, ఏప్రిల్ 30:

పదవతరగతి పరీక్ష ఫలితాలలో అశ్వాపురం మండల పరిధిలోని నెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూరు శాతం ఫలితాలు వచ్చినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పా శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులకు అభినందన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న నెల్లిపాక సర్పంచ్ ముంద్రు రామకృష్ణ మాట్లాడుతూ అశ్వాపురం మండలం లోనే నూరు శాతం ఫలితాలు సాధించిన పాఠశాలగా నెల్లిపాక బంజర ఉన్నత పాఠశాల అని చెప్పుకోవడానికి గర్వంగా ఉందన్నారు. ఇంత మంచి ఫలితాలు సాధించడానికి కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులు ప్రతిఒక్కరిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఉపాధ్యాయులు చెప్పిన విధంగా నడుచుకొని ఈ రోజు నెల్లిపాక పంచాయితీ పేరును మండల వ్యాప్తంగా గర్వించదగ్గ చేసిన పాఠశాల విద్యార్థుల కు పేరు పేరున అభినధించి, రాబోయే రోజుల్లో మన నెల్లిపాక పంచాయితీ కి కీర్తిప్రతిష్టలు

తీసుకరావాలని ఆశీర్వదించారు.రాబోవు ముందు రోజుల్లో మంచిగా చదువుకొని వారి తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు, పుట్టిన ఊరుకు పేరు తెచ్చి పెట్టాలని చదువులో ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షి ంచారు.పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించడం మాకు, మా పాఠశాలకు గర్వం గా ఉందన్నారు. అనంతరం పాఠశాలలో ప్రథమ, ద్వితీయ ఫలితాలు సాధించిన విద్యార్థులు తుపాకుల సాంకేత్ కుమార్(457), వర్సబోయిన తేజశ్రీ (456)లను ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సర్పంచ్ ముంద్రు రామకృష్ణ శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది,నెల్లిపాక సెక్రటరీ, గ్రామ పెద్దలు,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 30: ఇటీవల విడుదలైన టెన్త్ క్లాస్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ విద్యార్థులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో అభినందించి వారి భవిష్యత్తు విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలిపారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు:అశ్విత - 586, త్రిశాంత్ - 578, డి.వి.ఎస్.ఎన్ రాజు - 578, జస్వంత్ - 577, షణ్ముఖ ప్రియా - 575, స్పందన - 572, ధరణి ప్రియా - 572, హంసిక్ - 571, మేఘన - 571, జీవన్ - 570 మార్కులు సాధించారని ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్

ఎండి యూసఫ్ షరీఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మహమ్మద్ ఖాదర్, డైరెక్టర్ జానీ మియా ఖాన్, యాకూబ్ షరీఫ్, అశ్వాపురం ప్రిన్సిపాల్ లెనిన్ విజయ్ కుమార్, బయ్యారం ప్రిన్సిపాల్ నురేష్, నరేందర్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మణుగూరులో భారీ వడగళ్ల వాన

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 30:

మణుగూరులో గురువారం భారీ వడగళ్ల వాన పడింది. దీంతో రైతులకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. మండలంలో ఉరుములు మెరుపులతో కూడిన గాలితో మంచు ముక్కల వర్షం పడింది. మునుపెన్నడూ లేని విధంగా మణుగూరులో పెద్ద పెద్ద మంచు ముక్కలతో కూడిన వర్షం పడింది. పంట పొలాల్లో రైతులు ఆరబోసిన ధాన్యం తడిసి తీవ్రంగా నష్టపోయారు. మణుగూరులో అకాల వర్షం కురిసిన నేపద్యంలో రైతులు ఆరు బయట ఆరబోసిన ధాన్యం ను, ధ్యానం కేంద్రాలని తహసిల్దార్ అద్దంకి నరేష్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీటి రామారావు. ఆర్ఐ గోపి తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు

పినపాక,ప్రభాతవార్త,ఏప్రిల్ 30:

తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక సహకార సంఘాలు రద్దు చెల్లదని హైకోర్టు తీర్పు ఇవ్వడం ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని ప్రాథమిక సహకార సంఘ అధ్యక్షుడు ముదునూరి వివిఎస్ఆర్ఎస్ వర్మ అన్నారు.మండల పరిధిలోని జానంపేట లో నుంచి గురువారం ఆయన మాట్లాడుతూ పాలకవర్గాలను యథాతథంగా కొనసాగించాలని హైకోర్టు ఆదేశించడం స్వాగతించదగ్గదన్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని అయన విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం సహకార సంఘాలను రద్దు చేయాలని ప్రభుత్వం ప్రయత్నించిందని అయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలు, పథకాలు అమలు చేసి రైతులకు న్యాయం చేయాలనీ ప్రభుత్వంని డిమాండ్ చేశారు.

సిడిఎంఏ సెక్రెటరీనీ కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్...

సత్తుపల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సిడిఎంఏ) సెక్రటరీ డాక్టర్ టి కే శ్రీదేవి ఐఏఎస్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం సత్తుపల్లి మున్సిపాలిటీలోని ప్రజలు ఎదుర్కొంటున్న ఈ వివిధ రకాల సమస్యలను పరిష్కరించాలని చైర్‌పర్సన్ సిడిఎంఏ సెక్రటరీ శ్రీదేవికి వివరించారు. సెక్రెటరీ సానుకూలంగా స్పందించినట్లు చైర్ పర్సన్ రెహనా కమల్ పాషా తెలిపారు.

క్షయ వ్యాధి పూర్తిగా నయమవుతుంది

టేకులపల్లి సర్పంచ్ శైలజ

పెనుబల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

క్షయ వ్యాధి పరీక్షలు, మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నందున ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని టేకులపల్లి గ్రామ సర్పంచ్ శైలజ తెలిపారు. గురువారం పెనుబల్లి మండలం పిహెచ్సి లంకాసాగర్ పరిధిలోని టేకులపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యాలయంలో నిర్వహించిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ 2.0 కార్యక్రమాన్ని సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 128 మంది అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించగా, 78 మందికి ఎక్స్ రేలు తీశారు. తెమడ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి చికిత్స, మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు బషీరుద్దీన్, టిబి నోడల్ ఆఫీసర్ నాగేశ్వరరావు, ఎమ్ ఎల్ హెచ్ పి సౌజన్య, తిరుపతమ్మ, పుల్లమ్మ, అశోక్, ఏ ఎన్ ఏమ్ మంగతాయారు, గ్రామ పంచాయతీ కార్యదర్శి పుష్పరాణి, జీపీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళల భద్రత ప్రతీ ఒక్కరి బాధ్యత : సీఐ శ్రీపతి తిరుపతి

గుండాల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

మహిళలను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ,మహిళల భద్రత ప్రతీ ఒక్కరి బాధ్యత అని గుండాల సీఐ శ్రీపతి తిరుపతి అన్నారు. గురువారం ప్రజాపాలన ప్రగతి పాలనలో భాగంగా మండల కేంద్రం లో ఉపాధి హామీ పథకం కూలీలకు మహిళాభద్రత తీసుకోవల్సిన చర్యల పై ప్రజలకు అవగాహన కల్పించారు . సైబర్ ప్రాడ్ ,మహిళ ల అక్రమ రవాణా ,లైంగిక దాడులు నివారణ మార్గాలు ,చిన్న పిల్లల భద్రత ,బాల్య వివాహాలు ,ఆన్లైన్ మోసాలు ,మహిళల హక్కులు ,చట్టాల పై

అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పేదల అభయ హస్తంగా పెండేల బ్రదర్స్

ప్రజల కష్టసుఖాల్లో ముందుండే సేవాభావం

రాజకీయాలకు అతీతంగా పేదలకు అండగా నిలుస్తున్న సోదరులు

అన్న హరికృష్ణ సహకారంతో వైస్ చైర్మన్‌గా సేవలను విస్తరించిన రాజు

17వ వార్డు కౌన్సిలర్‌గా హామీలను నెరవేర్చుతూ ఆదర్శం

పెళ్లిళ్లు, గర్భిణీలకు, మృతిచెందిన కుటుంబాలకు రూ.5 వేల చేయూత

ఇల్లందు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

పేదల కష్టసుఖాల్లో అండగా నిలవడం మాటల్లో కాదు, చేతల్లో చూపిస్తూ మానవీయ సేవలకు ప్రతీకగా నిలుస్తున్నారు పెండేల బ్రదర్స్. ఎవరికి ఆపద వచ్చినా ముందుగా స్పందిస్తూ మేమున్నాం అంటూ ధైర్యం చెప్పే వారి వైఖరి స్థానిక ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది.

ప్రజల కష్టసుఖాల్లో ముందుండే సేవాభావం

ప్రజల సమస్యలను తమవిగా భావిస్తూ ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సహాయం చేయడం పెండేల బ్రదర్స్ ప్రత్యేకత. చిన్న సమస్య అయినా, పెద్ద కష్టం అయినా వెంటనే స్పందిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. వారి ఈ సేవాభావం వల్లే వారు ప్రజలకు నిజమైన అభయంగా మారారు.

రాజకీయాలకు అతీతంగా పేదలకు అండ

రాజకీయాలకతీతంగా సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న ఈ సోదరులు, పార్టీ గీతలను దాటి పేదలకు తోడుగా నిలుస్తున్నారు. అవసరమైన చోట సహాయం అందించడం ద్వారా పేదోడికి మేమున్నాం అన్న నమ్మకాన్ని కల్పిస్తున్నారు.

అన్న హరికృష్ణ సహకారంతో సేవల విస్తరణ

అన్న పెండేల హరికృష్ణ అండదండలతో తమ్ముడు పెండేల రాజు వైస్ చైర్మన్ పదవిని చేపట్టి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించారు. ఈ బాధ్యతను కేవలం పదవిగా కాకుండా, ప్రజాసేవకు అవకాశంగా తీసుకుని మరింత చురుకుగా పని చేస్తున్నారు.

17వ వార్డు కౌన్సిలర్‌గా హామీల అమలు

మున్సిపల్ ఎన్నికల సమయంలో 17వ వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేసిన పెండేల రాజు తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో ఆయన చూపుతున్న కట్టుబాటు స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.

అవసర సమయంలో ఆర్థిక చేయూత

పేద కుటుంబాల్లో జరిగే పెళ్లిళ్లు, గర్భిణీ స్త్రీల అవసరాలు, మృతిచెందిన కుటుంబాల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రూ.5 వేల చొప్పున సహాయం అందిస్తున్నారు. ఈ చేయూత కేవలం డబ్బు సహాయం మాత్రమే కాకుండా, బాధలో ఉన్న కుటుంబాలకు ధైర్యాన్ని నింపే మానవీయ చర్యగా నిలుస్తోంది.

ప్రజల అభినందనలు

ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెంచుకుంటూ, వారి సమస్యలకు పరిష్కారాలు చూపిస్తూ ముందుకు సాగుతున్న పెండేల బ్రదర్స్ సేవలను స్థానికులు హర్షిస్తున్నారు. పేదల పక్కన నిలబడటమే నిజమైన సేవ అన్న భావనతో వారు చేస్తున్న కృషి సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది.

రైతు సంఘం జాతీయ మహాసభల ఏర్పాట్ల పరిశీలన

మే 11న భారీ ప్రదర్శన, బహిరంగ సభకు పిలుపు

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు. ఈ మహాసభలు మే 11, 12, 13 తేదీల్లో ఇల్లందులో నిర్వహించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఆయన సమీక్షి ంచారు.ఈ సందర్భంగా పోటు రంగారావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు చండ్ర అరుణ, జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజుతో కలిసి ఇల్లందులోని జేకే సింగరేణి స్కూల్ గ్రౌండ్‌ను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ, మహాసభల ప్రారంభ రోజైన మే 11న భారీ ప్రదర్శనతో పాటు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం రైతాంగం, ప్రజల బాధ్యత అని అన్నారు.దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల నుంచి రైతు ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరవుతున్నారని తెలిపారు. ఇల్లందు పట్టణంలోని

వ్యాపారులు, ప్రజలు హార్దికంగా మరియు ఆర్థికంగా సహకరించాలని కోరారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు దేశవ్యాప్తంగా పోరాడి విజయం సాధించినప్పటికీ, రైతాంగానికి ఇంకా ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేసి, పంటలకు కనీస మద్దతు ధర ఎం ఎస్ పి హామీ ఇవ్వాలని, పంట బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లందు నియోజకవర్గానికి అందించాలని, పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షుడు బుర్ర వెంకన్న, పార్టీ ఇల్లందు డివిజన్ సహాయ కార్యదర్శి రేస్ బోస్, పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాగమయి

కల్లూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

కల్లూరు మున్సిపాలిటీలో గురువారం జరిగిన శుభకార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని ఆశీర్వదించారు. కల్లూరు పట్టణం, డీఎన్నీ ఫంక్షన్ హాల్లో చినియా తండా వాసి, ప్రభుత్వ ఉపాధ్యాయులు బానోత్ బాలాజీ నాయక్ కుమార్తె లిఖిత వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ



ప్రభాకర్ చౌదరి, కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, కల్లూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉస్మాన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇల్లెందు వార్త

ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

టీజీఈ జేఏసీ ఒక్కరోజు నిరాహారదీక్షను విజయవంతం చేయండి

టేకులపల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

ఉపాధ్యాయ ఉద్యోగ అన్ని సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీజీఈ జేఏసీ ఒక్కరోజు నిరాహార దీక్ష ను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న డిఎ లను వెంటనే ప్రకటించాలని పిఆర్సి, సిపిఎస్ రద్దు, వంటి హామీలను కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సిపిఎస్ రద్దు చేసి పాత విధానాన్ని ప్రకటించాలని ఎన్పీఎస్ కు చెల్లించవలసిన సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ యజమాని వాటను చెల్లించకపోవడం వలన చనిపోయిన సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు కుటుంబ పెన్షన్ చెల్లింపులు నిలిచిపోయాయి రిటైర్డ్ అయిన సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన సొమ్ము ఆగిపోయింది వాటిని వెంటనే ఎన్పీఎస్ ట్రస్ట్ కు చెల్లించి రిటైర్డ్ అయిన ఉద్యోగుల సమస్యల ఉద్యోగ ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్యం వంటి హామీలను నెరవేర్చాలని జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్ లో ఒక్కరోజు నిరాహార దీక్షను అందరం పాల్గొని విజయవంతం చేయాలని టేకులపల్లి మండల విద్యాశాఖ పిలుపునిచ్చింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగు నాయక్, రమణ, బాలాజీ, పూల్ సింగ్, హతిరం, రమేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

పంటల మార్పిడితో చీడపీడల నివారణ

అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు

చండ్రుగొండ ప్రభాతవార్త:

పంటల మార్పిడితో చీడ పీడ లు కలుపు ను నివారించుకోవచ్చని అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంత్ కుమార్ రైతులకు సూచించారు. గురువారం వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డా. జె హేమంత కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ ఐ వి శ్రీనివాస్ రెడ్డి డి స్రవంతి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని చండ్రుగొండ రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పంట మార్పిడి చేసుకోవడం వలన చీడపీడలు కలుపును నివారించుకోవచ్చని, ఎరువుల వాడకాన్ని కూడా తగ్గించుకోవచ్చని సూచించారు. వరిలో రకాలను, సాగు విధానాన్ని క్లుప్తంగా రైతులకు వివరించారు.ఆయిల్ పామ్, మామిడి ఇతర కూరగాయ పంటలలో చీడపీడల యాజమాన్యం, సాగు, మార్కెటింగ్ విధానాల గురించి రైతులకి గల సందేహాలని నివృత్తి చేశారు. స్రవంతి మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం చేస్తూ రసాయనాల వాడకాన్ని తగ్గించుకోవాలని అలాగే ఎరువులను సూచించిన మేరకు వేసుకోవడం వలన సాగు ఖర్చు తగ్గి, రసాయనాల అవశేషాలు కూడా మన ఆహారంలో తగ్గుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ పి. రవికుమార్ , సర్పంచ్ రుక్మిణి, మండల వ్యవసాయ అధికారి జి వినయ్, వ్యవసాయ విస్తరణ అధికారులు మనోహర్ నాయక్, ఉబ్బనపల్లి నరేష్ , విద్యార్థు లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో మల్లారం గ్రామాన్ని ఆదర్శంగా నిలపాలి

సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ కిరణ్‌కుమార్

తల్లాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

కష్టపడి చదివి పదో తరగతి ఫలితాల ద్వారా మల్లారం ప్రతిష్ఠ పెంచారని సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్ కొనియాడారు. గ్రామపంచాయితీ

కార్యాలయంలో పదో తరగతి ఫలితాల్లో డి. ఉజ్వల, ఎరి భవాని, కటికి భవాని, బండ్ల రాజా సాత్విక్ అత్యుత్తమ మార్కులు సాధించడంతో పాలకవర్గం సన్మానించింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ కష్టపడి చదవడం ద్వారానే గుర్తింపు లభిస్తుందని, ప్రతి ఒక్కరు విద్య ద్వారానే గుర్తింపు పొందుతారని అన్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ దారావత్ యశోద, ఎరి నరసింహారావు తో కలిసి జ్యూట్ బ్యాగ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుగ్గిదేవర సీతారామయ్య, ఎరి నరసింహారావు, దాసరి శ్రీనివాసరావు, ఎరి కృష్ణారావు, భూక్య అంజయ్య, దుగ్గిదేవర రవీంద్ర, దాసరి నరసింహారావు, బెల్లంకొండ అంజయ్య, రేగళ్ళ శ్రీనివాసరావు, తోట మురళి తదితరులున్నారు.

సర్వేలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్ల పాత్రే కీలకం

తల్లాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామాల్లో సర్వే చేసేటప్పుడు సమర్థవంతంగా నిర్వహించినప్పుడే లక్ష్యం నెరవేరుతోందని తహశీల్దార్ టి.

కరుణాకరరెడ్డి, ఎంపిడిఓ అంబటి శ్రీధర్‌రాజు కోరారు. రెండవ దశ సెన్సెస్ కార్యక్రమం రైతు వేదికలో ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ మూడు రోజులు పాటు కొనసాగే శిక్షణలో అనుమానాలుంటే ప్రోగ్రాం అధికారుల నుండి క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు సూపర్‌వైజర్లదే కీలకం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఓ మధు, గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్ పాల్గొన్నారు.

జనాభా లెక్కల స్వీయ గణనపై అవగాహన సదస్సు

తల్లాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ప్రజలు తమ వివరాలను తామే నమోదు చేసుకునే విధంగా గ్రామ సమాఖ్య సభ్యులు అవగాహన పెంపొందించాలని మాస్టర్ ట్రైనీలు ఎండి. జమీర్, ఎన్. మహేష్‌లు కోరారు. మూడు రోజుల పాటు విఓఏలకు జనాభా లెక్కల స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ సర్వేపై ఏమైనా అపోహలుంటే వాటిపై ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత విఏఓలపై ఉందని, అవసరమైతే స్వయంగా వారే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేలా చైతన్యవంతులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీధర్‌రాజు, ఎఎస్ఓ మధు, ఏపిఓ ప్రవీణ్‌కుమార్, ఖాజా మొయినుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారి జ్యోత్స్న వైద్యానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే జారె

రూ.2లక్షల ఎలఓసి మంజూరి చేయించి శస్త్ర చికిత్స

దమ్మపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారి వైద్యానికి అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె అదినారాయణ అండగా

నిలిచారు. దమ్మపేట మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన మల్కాపురం నాగులు మనవరాలు జ్యోత్స్న చిన్న వయసులోనే గుండె సమస్య తో బాధపడుతున్న క్రమంలో గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసారు. ఆర్థిక ఇబ్బందులతో వారు చిన్నారి గుండె జబ్బు గురించి ఎమ్మెల్యేకు తెలపగా నేనున్నాను అధైర్య పడవద్దని ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.2లక్షల రూపాయలు ఎలఓసి ఇప్పించి వారం రోజుల్లో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో హార్ట్ సర్జరీ చేయించి చిన్నారి జీవితంలో వెలుగులు నింపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజల పట్ల జారే ఆదినారాయణ ప్రత్యేక చొరవ తీసుకుని వైద్యం చేయిస్తున్నారని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కరు కూడా వైద్యం చేయించుకునే విషయంలో ఇబ్బందికి లేకుండా ఉండేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని చిన్నారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే జారెకు ధన్యవాదాలు తెలిపారు.

అమెరికా సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

తల్లాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

భగత్ సింగ్ స్ఫూర్తితో అమెరికా యుధ్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని టియుసిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్

లాల్‌మియా పిలుపునిచ్చారు. భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవుల 95వ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రమైన తల్లాడలో రెండు నిమిషాలు మౌనం పాటించి, భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లాల్‌మియా మాట్లాడుతూ భారత దేశాన్ని 200 సంవత్సరాలు పాలించిన బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 23 ఏళ్ళ వయసులోనే పోరాడి తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన ఆ మహావీరుల స్ఫూర్తితో ఇవాళ్ళ ప్రపంచ దేశాలపై యుద్ధాల పేరుతో దురాక్రమణలు కొనసాగిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశం కోసం పోరాడి ప్రాణాలర్పించిన భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవుల వర్ధంతి సభలను మార్చి 23 నుండి 30 వరకు వాడవాడలా జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ తల్లాడ బ్రాంచ్ కమిటి నాయకులు సిహెచ్. సురేష్, రామారావు, గాంధీ, చందు, నాగులు, కృష్ణయ్య, శ్రీను, నరసరావు, అప్పారావు పాల్గొన్నారు.

బాలపేట ఉప సర్పంచ్ తాళ్ళూరి పెద్ద అమరయ్య మృతి

తల్లాడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

మండల పరిధిలోని బాలపేట ఉప సర్పంచ్ తాళ్ళూరి పెద్ద అమరయ్య (65) గురువారం తెల్లవారుజామున మృతిచెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. మొదటి నుంచి తాళ్ళూరి పెద్ద అమరయ్య కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా పనిచేశారు. ఇటీవల బాలపేట పంచాయితీ ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. రాజకీయాల్లో నమ్మిన సిద్ధాంతాల కోసం అమరయ్య పనిచేశారు. కొన్ని సందర్భాల్లో ముక్కుసూటిగా వ్యవహరిస్తారనే పేరుంది. అమరయ్య మరణంతో గ్రామంలో విషాదం అలుముకుంది.

సొసైటీ చైర్మన్ పదవి కొరకు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

దమ్మపేట రూరల్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

అశ్వారావుపేట మండలం వినాయకపురం సొసైటీ చైర్మన్ పదవి తనకు ఇవ్వవలసిందిగా జజ్జురి దుర్గారావు గండుగులపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు

కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ నాయకులు తో కలిసి వినతి పత్రాన్ని అందించారు. దుర్గారావు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ అశ్వారావుపేట మండలం వినాయకపురం సొసైటీ చైర్మన్ పదవి ప్రస్తుతం ఖాళీగా ఉందని ఆ పదవిని తనకు ఇవ్వవలసిందిగా ఎమ్మెల్యే ని కోరారు. గత 40 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఎంపిటీసీగా, అనేక పదవుల్లో ప్రజలకు ఎన్నో సేవ కార్యక్రమాలు చేశానని వివరించారు. తనకున్న అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని తనకు సొసైటీ చైర్మన్ పదవి ఇవ్వవలసిందిగా ఎమ్మెల్యేకు విజ్ఞప్తితో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల కుంట సర్పంచ్ కోర్సా రాజేష్, పాత రెడ్డిగూడెం, మామిళ్ళ వారి గూడెం సర్పంచ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

పేటలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రభుత్వ వైద్యశాల ఆకస్మిక తనిఖీ

అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం అశ్వారావుపేటలో పర్యటించారు. ఈ క్రమంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి కావలసిన స్థలాని మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, అధికారులతో కలసి ఎమ్మెల్యే పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవలు, పేషెంట్లు కు కల్పిస్తున్న వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యవసర సేవలు అందుబాటులో ఉంచాలని, వైద్యులు సాధ్యమైనంత వరకు ప్రాథమిక వైద్యాన్ని అందించాలనీ, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే పెద్ద ఆసుపత్రికి రిఫర్ చెయ్యాలని సూచించారు. అనంతరం పట్టణంలోని మోడల్ కాలనీలోని చుట్టూరి కిష్టయ్య ఇటీవల ప్రమాదం వలన మరణించగా గురువారం జరిగిన దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

రైతులకు ఇబ్బందులు లేకుండా మొక్కజొన్న కొనుగోలు

వైరా ఎమ్మెల్యే

కారేపల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్న రైతుల ప్రయోజనమే ప్రధాన ఎజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు.మండల పరిధిలోని ఆప్పాయిగూడెం గూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల మార్కెఢ్ గోడౌన్ నందు మొక్కజొన్నల నిల్వ కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఇటీవల మండల పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే కు రైతులు వద్దనుండి కొనుగోలు చేసే మొక్కజొన్న లారీ లోడ్స్ నిలువ చేసేందుకు ఇబ్బందికరంగా ఉందని విషయాన్ని తెలుసుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సబ్ కలెక్టర్కు ఫోన్ ద్వారా సమస్యను వివరించడంతో మార్కెట్ గోడౌన్ లో మొక్కజొన్నలు నిలువ చేసుకునేందుకు వీలుగా అనుమతినిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కజొన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని దానికి అనుగుణంగానే మండలంలో సొసైటీ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు..సింగరేణి మండలం లో సుమారు 8000 ఎకరాలకు పైగా మొక్కజొన్న పంట సాగు చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 2400 రూపాయలకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తుంది అన్నారు.గోదాం వినియోగం తో ఉపాధి 150 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి హమాలీ, డ్రైవర్లు ఇతర సిబ్బంది మొత్తానికి ఉపాధి లభిస్తుందన్నారు.వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేవని మరల వర్షం పడితే రైతుల ఇబ్బందులు పడతారని ఉద్దేశంతో ఖాళీ ప్రదేశాల్లో అరబోసిన మొక్కజొన్నలను గోడౌన్ లోకి చేర్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు . రైతులు ఏమాత్రం ఆందోళన చెందవద్దని ప్రతి రైతు వద్ద నుండి మొక్కజొన్నలు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుత గోడౌన్ సరిపోకపోతేఅవసరమైతే జిన్నింగు మిల్లు లో ధాన్యం నిల్వ ఉంచేలా ఏర్పాటు చేస్తామన్నారు. గోడౌన్ వద్ద రహదారి మార్గం అధ్వానంగా ఉందని త్వరలో ప్రతిపాదనలు పంపి బి టి ఏర్పాటు చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మార్వో ఓరుగంటి వెంకటేశ్వర్లు ఆర్ ఐ డి జగదీష్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు కారేపల్లి ఎస్సై బైరు గోపి సొసైటీ మాజీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు పెదపోయిన ఉమాశంకర్ మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్ సర్పంచులు దండు ప్రవీణ్ బానోత్ హిరాలాల్ వీర ప్రతాప్ టోనీ మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.

అంగ రంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జయంతి వేడుకలు.

ఏన్కూరు,ఏప్రిల్ 30, ప్రభాత వార్త :

మండల పరిధిలోని గార్ల ఓడ్డు గ్రామములోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో బుధవారం నుండి నుండి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.దీనిలో భాగంగా..రెండోవ రోజు శ్రీ మహా విష్ణువు నాలుగోవ అవతారమైన నరసిం హుని జన్మదిన పుష్కర్నిచుకొని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో స్వామి వారి జయంతి వేడుకలు అం గరంగ వైభవంగా జరిగాయి.వేద మంత్రాలతో పులకించిన స్వామివారి ప్రాంగణము..పరవశించిన భక్తజనం..దిగ్విజ యంగా స్వామి వారి జయంతిని ఘనంగా నిర్వహించారు.సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు.ఉదయం గం :5:00 గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభించారు.ఆలయములో రెండు గంటల పాటు శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారికి అష్టోత్తర శతఘటాభిషేకం అర్చకులు నిర్వహించారు.ఉదయం గం: 8:00 గంటలకు 11 కల శములను భక్తులు నెత్తి మీద పెట్టుకుని స్వామి వారి గుడి చుట్టూ ప్రదక్షణగా తిరిగి 11 వేదమంత్రాలు..11రకాల ఔ షధులు..పంచామృతాలతో స్వామివారి మూల విరాట్ కు ప్రత్యేక అభిషేకాలు అర్చకులు నిర్వహించారు.కుంకు మార్చన..ఆకు పూజలు.. స్వామివారికి పుష్పాలంకరణ..తులసి అర్చన..మూల మంత్ర..మూర్తి మంత్ర హాసనం.. గరుడాదివాసనం..అగ్ని ప్రతిష్ట హోమం..తదితర పూజా కార్యక్రమాలు అర్చకులు నిర్వహించారు.ఉదయం గం:11: 30 నిమిషాలకు ధ్వజారోహణం..నివేదిన..సాయంత్రం గం:4:30 నిమిషాలకు శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయ ణం..బేరీపూజ..దేవతాహ్వానము..యాగశాల ఆరాధనలు..హోమం..బలి హరణం..నివేదిన..తీర్థ ప్రసాద గోష్టి తది తర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.దేవాలయం అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి ఏకాంతముగా పూజ లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్త మద్దికుంట నరసింహారావు,గార్లఒడ్డు దేవాలయం ఈవో సోమరాజు వెంకట దుర్గాప్రసాద్..దాత(హైదరాబాద్)జాలాది దొరబాబు,ఆలయ ప్రధాన అర్చకులు బీటుకూరి నాగరా జు చార్యులు,వేణు గోపాలచార్యులు, గ్రామస్తులు,ఆలయ సిబ్బంది,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం

వేసవి జాగ్రత్తలు పాటించాలి

సర్పంచ్ దండు ప్రవీణ్

కారేపల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త

విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలతోనే సాధ్యపడుతుందని సెలవుల్లో ఇండ్ల వద్ద ఎండ వేడిమి కి గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని అ ప్పాయి గూడెం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ అన్నార. సింగరేణి మండలం అ ప్పాయి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల నందు చివరి రోజైన గురువారం ముగింపు కార్యక్రమం ప్రిన్సి పాల్ సావిత్రి అధ్యక్షతన నిర్వహించారు. వివిధ అంశాల్లో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు బహుమతులను అందజేశారు. ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా స్లాష్ సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ 2026 కార్యక్రమాన్నిఏప్రిల్ 18వ తేదీ నుండి 30వ తేదీ వరకు మైనార్టీ స్కూల్ నందు నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆరు మైనార్టీ పాఠశాల లోని 139 విద్యార్థులు సమ్మర్ క్యాంపులో పాల్గొని కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్బాల్, షటిల్, అథ్లెటిక్స్, వివిధ రకాల ఆటలను నేర్చుకున్నారు. ఆయా పాఠశాలల పి ఈ టి లు, పిఈడీలు విద్యార్థులకు క్రీడా నైపుణ్యాలను, మెలకువలను , ఆట తీరు పై తర్ఫీదు ను ఇచ్చి పోటీలను నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలు చెరువులు కుంటలు నీటి ప్రదేశాల వద్దకి వెళ్లవద్దని సూచించారు. ప్రధానంగా పెరుగుతున్న ఎండ వేడిమి ప్రభావం వల్ల చిన్నారుల ఆరోగ్య పరిస్థితి క్షీణించే అవకాశాలు ఉందన్నారు. ఉదయం సాయంత్రం వేళలలో ఆటలలో పాల్గొని మధ్యాహ్న సమయంలో ఇళ్ల వద్దనే ఉండాలని తెలిపారు. విద్యతోపాటు క్రీడలు నేర్చుకుంటే వ్యక్తిగతంగా గుర్తింపు రావడమే కాకుండా దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావచ్చు అన్నారు. క్యాంపులో నేర్చుకున్న ఆటలను తమ భవిష్యత్తులో ఆయా ఆటల్లో గుర్తింపు తెచ్చుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. క్రీడలు విద్యార్థులు మానసికంగా శారీరకంగా ఎదగడానికి చాలా అవసరమని, క్రీడల ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎల్ సి అరుణ కుమారి పంచాయితీ కార్యదర్శి కృష్ణవేణి వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన పి ఆర్ డి ఈ కరుణాకర్ రెడ్డి

కామేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం ముచ్చర్ల పెద్దమ్మ తల్లి గుడి నుండి జగన్నాథ్ తండ వరకునూతనంగా నిర్మిస్తున్న ఫార్మేషన్ రోడ్డు పనులను ఏన్కూర్ సబ్ డివిజన్ పి ఆర్ డి ఈ కరుణాకర్ రెడ్డి గురువారం పరిశీలించారు.క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్ర మంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ,పంచాయతీ కార్యదర్శి పి.అనురాధ, గ్రామ పెద్దలు సతకోటి హనుమంతరావు పాల్గొన్నారు.

వేగవంతంగా వైద్య సేవలు అందించండి

ప్రభుత్వ వైద్యశాలలో కాన్పుల సంఖ్యను పెంచాలి

వేసవిలో ఆరోగ్యం పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుణా దేవి

కామేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుణా దేవి గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ప్రజా ఆరోగ్య ప్రమాణాలను డాక్టర్లు, వైద్య సిబ్బందితో

సమీక్షించారు.వైద్యశాలలో ఉన్న సదుపాయాలతో పాటు సమస్యలను అడిగి తెలు సుకున్నారు.రోగులు, ప్రజలకు వేసవిలో అందిస్తున్న వైద్య సేవల వివరాలను కూడా అడిగి తెలుసుకుని పలు సలహాలు, సూచనలు చేశారు.వైద్య సేవలను మ రింత వేగవంతంగా అందించాలని కోరారు.గర్భిణీ మహిళల నమోదు,ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు, హైపర్ టెన్షన్, డయాబెటిక్,క్యాన్సర్ కేసులకు వైద్య సేవలు సరైన పద్ధతులలో అందించాలని కో రారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలకృష్ణ, ఏన్కూరు డాక్టర్ ఎన్ హెచ్ ఎం దుర్గా, కామేపల్లి వైద్యాధికారులు డాక్టర్ హారిక, డాక్టర్ రంజిత్ కుమార్, హెచ్ ఇ వో కె. వెంకటేశ్వర్లు, పిహెచ్ఎన్ స్వర్ణమార్తా, హెల్త్ సూపర్వైజర్ లు నరేంద్రనాయక్, ఎం.లక్ష్మీ ఏఎన్ఎంలు,హెల్త్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

మున్సిపల్ కమీషనర్ యు గురులింగం చిట్యాలకు బదిలి

వైరా టౌన్ ఏప్రిల్ 30 (ప్రభాతవార్త)

వైరా మున్సిపల్ కమీషనర్ యు గురులింగం ఉమ్మడి నల్గొండ జిల్లా చిట్యాలకు బదిలి అయ్యారు. 2025 ఫిబ్రవరి లో వైరా కు వచ్చిన గ్రేడ్ 2 అధికారిగా యు గురులింగం కొద్ది రోజులుగా గురులింగం బదిలీ అవుతారనే చర్చ జరుగుతుంది. అందుకు కారణం అతనే వైరా నుండి బదిలీ కోరుకుని స్వంత జిల్లాకు వెళ్లాలని చేసుకున్న ప్రయత్నాల వల్ల ప్రచారం లోకి వచ్చాడు. పాలక వర్గం లేని సమయం లో అదనపు కలెక్టర్ శ్రీజ ప్రత్యేక అధికారిగా ఉన్నా కమీషనర్ దే హవా. మున్సిపల్ వ్యవహారాలలో తాను చెప్పిందే వినాలనే ధోరణి కలిగిన కమీషనర్ వివాదాస్పదుడు గా మిగిలారు. మున్సిపల్ ఎన్నికలు జరిగిన ఫిబ్రవరి నెల నుండి పాలకవర్గం తో ఎడ ముఖం పెడ ముఖంగానే ఉంటున్నారని తెలిసింది. అడ్మినిస్ట్రేషన్ విషయం లో కూడా అతను చెప్పిందే అందరూ వినాలనే ధోరణి ప్రదర్శిస్తున్నారని ముద్ర వేయించుకుని ఎట్టకేలకు బదిలీ అయ్యారు. 8 సంవత్సరాలలో గురులింగం 15 వ కమీషనర్. కమీషనర్ ను బదిలీ చేసిన తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ వైరా మున్సిపాలిటీ కి కొత్త కమీషనర్ ను ప్రస్తుతం పంపించలేదు.

జేవిఆర్ఓసిలో పదవి విరమణ చేసిన వారిని సన్మానించిన ఐఎన్టీయుసి నేతలు...

సత్తుపల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

సత్తుపల్లి సింగరేణి ఏరియాజేవిఆర్ ఓసి లో సుదీర్ఘ కాలం సర్వీస్ పూర్తి చేసుకొని పదవి విరమణ పొందుతున్న ఈ పి మెకానికల్ కమ్ ఫిట్టర్ లు పామర్తి రమేష్, తన్నీరు బసవయ్య ఈ పిఆపరేటర్ పియాజుదిన్ లను ఐఎన్ టి యుసి ఫిట్ సెక్రెటరీ సీతారామ రాజు ఆధ్వర్యంలో గురువారం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐఎన్ టి యూసీ ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు బృందం ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ వారి కుటుంబం అంతా మంచి స్థానంలో స్థిరపడ్డారనివారు సింగరేణిలో ఒక నిబత్తత కలిగి మంచి పేరు ప్రక్యతలు తెచ్చుకున్నారన్నారు. పని విషయంలో కానీ తన వ్యక్తిగత విషయంలో గాని ఎటువంటి రీమార్క్ లేకుండా చాలా సంతోషంగా పదవి విరమణ పొందుతున్నందుకు వారిశేషజీవితంఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని వారిని వారి కుటుంబ సభ్యుల ను ఆ భగవంతుడు ఏళ్ళవేలల తోడు ఉండి కాపాడాలి అని అనికోటేశ్వరరావు,సీతారామరాజులు కోరారు.ఈ కార్యక్రమం లో డి ఎల్ ఆర్ ఇంచార్జి మురళి కృష్ణ, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ శ్రీధర్, రత్నాకర్,

మంగీలాల్, ప్రసన్న,పొట్టి కిరణ్,ఐ వి రెడ్డి, రాంబాబు,కిషన్ రావు, రఫీ, సురేష్, బాలు, రమేష్,బాలకృష్ణ,షరీఫ్, భాజా,చంద్రశేఖర్,చంద్ర మోళి సంతోష్, గాలి వెంకటేష్,వి. శ్రీను, జనగాం శ్రీనివాస్, రాము, మోహనరావు, రాజేందర్, చాంద్ ,శ్రీకాంత్,సతీష్, రషీద్,ఏ వి రావు, రాజ్ కుమార్, విజయ్, మాలోత్ అశోక్, బాలకృష్ణ, ఆవుల శ్రీను, ఈశ్వర్, లింగమూర్తి, రాజు, గౌస్, కట్ట కృష్ణ, మోహినుద్దీన్ నాయకులు కార్యకర్తలు, డి ఎల్ ఆర్ కార్మికులు తదితరులు పాలొగొన్నారు.

వివాహ వేడుకల్లో హాజరైన మాజీ ఎమ్మెల్యే...

సత్తుపల్లి ఏప్రిల్ 30ప్రభాతవార్త:

సత్తుపల్లి పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో గురువారం జరిగిన పలువురు వివాహ వేడుకలకు మాజీఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపుడి మహేష్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు లు హాజరైనూతనవధూవరులను ఆశీర్వదించారు.మండలంలోనికాకర్లపల్లి గ్రామంలో బొజ్జ రాంబాబు,వెంకటలక్షి మ్మ దంపతుల కుమారుడు బొజ్జ నరసింహారావు , పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన వేముల ప్రసాద్ సామ్రాజ్యం పెద్ద కుమారుడు భువన్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులనుఆశీర్వదించారు. ఆయనతోపాటుబి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్ష

కార్యదర్శులు ఎస్.కె రఫీ, మల్లూరు అంకమ్మరాజు, షేక్ చాంద్ పాషా. బిఆర్ఎస్ మండల యువనాయకులు వల్లభనేని పవన్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించండి..

ఏఐటియుసి యాజమాన్యంతో స్ట్రక్చర్ కమిటీ సమావేశం...

సత్తుపల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

సింగరేణి సత్తుపల్లి ఏరియా జిఎం కార్యాలయంలో గుర్తింపు సంఘం ఏఐటియుసిఆధ్వర్యంలో యాజమాన్యంతో స్ట్రక్చర్ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి సత్తుపల్లి బ్రాంచి కార్యదర్శి సముద్రాల సుధాకర్, ఏరియా ఉపాధ్యక్షులు దారా బీమయ్య, కిషోర్ పాల్గొని కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఇటీవల యాజమాన్యం కాంట్రాక్టుకు ఇచ్చిన జేవిఆర్ సిహెచ్పి ని నడుపుతున్న కాంట్రాక్టర్, కనీస సర్టిఫికెట్లు లేని టెక్నీషియన్లను తీసుకొని వారితో పనులు చేయించడం రక్షణ పరంగా ఎంతో ప్రమాదకరమని, దీనిపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.అలాగే ఇ.పి ఆపరేటర్లకు "బి" గ్రేడ్ నుండి "ఎ" గ్రేడ్ కు వెంటనే పదోన్నతులు కల్పించాలని, ఓవర్ మెన్లు సూపర్ వైజర్లు లేకుండా పిట్లలోపనులుచేయించరాదని కోరారు. న్యూ పార్కింగ్ యార్డులోని రెస్ట్ షెల్టర్ లో రిఫ్రిజిరేటర్ ఏర్పాటు చేయాలని, వేసవి దృష్ట్యా పిట్

టైమింగ్స్ మార్చాలని సూచించారు. కార్మికులకు భోజనాన్ని ప్యాకెట్ల రూపంలో కాకుండా హాట్ బాక్సులలో అందించాలని, జె.వి.ఆర్ ఓ.సి కార్మికులందరికీ 2 లీటర్ల వాటర్ కూల్ క్యాన్లు, గత మూడేళ్లుగా పెండింగ్లో ఉన్న లెదర్ షూస్ను వెంటనే పంపిణీచేయాలనిపట్టుబట్టారు.వైద్య సేవలపై చర్చిస్తూ, జె.వి.ఆర్ డిస్పెన్సరీలో ఖాళీగా ఉన్న ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్స్, వార్డ్ అసిస్టెంట్ వంటి పోస్టులను భర్తీ చేయాలని, అక్కడ ఆర్.ఓ ప్లాంట్, మహిళా సిబ్బంది కోసం ప్రత్యేక డ్రెస్సింగ్ రూమ్ సౌకర్యం కల్పించాలని కోరారు. పి.వి నరసింహారావు కాలనీలోని కార్మిక పిల్లల కోసం సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్సహించాలని యాజమాన్యాన్ని కోరారు. వీటిపై యాజమాన్యం త్వరలోనేచర్యలుతీసుకుంటామని సానుకూలంగా స్పందించడం జరిగింది.

పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన ఎమ్మెల్యే....

సత్తుపల్లి ఏప్రిల్ 30ప్రభాతవార్త: సత్తుపల్లి పట్టణం, మండలంలో పలు

గ్రామాల్లో మృతి చెందిన వారి దశదిన కర్మలలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారికుటుంబాలనుపరామర్శించి ఓదార్చారు. పట్టణంలోని రాజీవ్ కాలనీకి చెందిన రేగళ్ల నాగేశ్వరరావు, ఇదే కాలనీకి చెందిన గూడపాటి సీతారామారావులు ఇటీవల మృతి చెందగా వారి దశదిన కర్మలు గురువారం జరగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు పాల్గొని చిత్రపటాలకు పూలమాలవేసి వారి కుటుంబాలను పరామర్శించి వారికి సానుభూతి తెలిపారు. మండలంలోని తుంబూరు గ్రామం లో సీనియర్ నాయకులు కర్లపూడి రామారావు అల్లుడు చీకటి శ్రీనివాస్ రావు మృతి చెందగా పార్థివదేహానికి పూలమాలవేసినివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్తుపల్లి విజయవాడ ఎక్స్రెస్ బస్సు చార్జీల తగ్గింపు...

డిఎం లక్ష్మీనారాయణ...

సత్తుపల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

సత్తుపల్లి నుండి విజయవాడ ఎక్స్రెస్ బస్సు చార్జీల ను తగ్గించినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్గరిజాల లక్ష్మీనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రాలో తిరిగే ఎక్స్రెస్ బస్సులకు ఆంధ్ర సెక్టార్ విసన్నపేట నుండి విజయవాడ 15 శాతం వరకు రాయితీ కల్పిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. సత్తుపల్లి నుండి విజయవాడ వెళ్లే ఎక్స్రెస్ బస్సులలో విస్సన్నపేట నుండి విజయవాడ కేవలం 80 రూపాయలతో ప్రయాణించవచ్చునని ఆయన అన్నారు. 15 రాయితీ ప్రకటించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. గతంలో విసన్నపేట నుండి విజయవాడ 90 రూపాయలు చార్జీ ఉండేది అని ఇప్పుడు 80రూపాయలుగానిర్ణయించినట్లు డిపో మేనేజర్ తెలిపారు.కావున సత్తుపల్లి డిపో పరిధిలోని విజయవాడ వెళ్లే ప్రయాణికులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ గురిజాల లక్షీ మ్మనారాయణ కోరారు.

సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుబ్బారెడ్డి..?

పిన్న వయసులో "సుబ్బారెడ్డి" చేతికి కాంగ్రెస్ పగ్గాలు....

సత్తుపల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ బూతు లెవల్ నుంచి గ్రామ, మండల, నియోజకవర్గ, స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి కాంగ్రెస్ అధిష్టానం వర్గం ఆదిశగా చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుల నియామక కార్యక్రమాలకు అధిష్టానం కసరత్తు ప్రారంభించింది. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లా నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికినడుంబిగించారు. ఏఐసిసి నాయకులు, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీలో యువకులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచనలు మేరకు రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టాన వర్గం ఆ దిశగాపావులుకదుపుతుంది. దీనిలో భాగంగా సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన యంగ్ అండ్ డైనమిక్ కాంగ్రెస్ యువ నాయకుడు, బి,ఎం, ఆర్, ట్రస్ట్ వ్యవస్థాపకులు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి కి దక్కే అవకాశాలు ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. కాంగ్రెస్ అధిష్టాన వర్గానికి సుబ్బారెడ్డి పేరు పంపినట్లు తెలిసింది.

సుబ్బారెడ్డికి దశాబ్దకాలం కాంగ్రెస్ చరిత్ర....

కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయం దగ్గర నుంచి గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కి వెన్నుదన్నుగా ఉండి పార్టీ బలోపేతం, కోసం కష్టపడి పని చేస్తూ ప్రతిపక్షంలో ఉండి గ్రామపంచాయతీ సర్పంచ్ ను, సొసైటీ చైర్మన్ ను, గెలిపించుకొని యువ డైనమిక్ కాంగ్రెస్ నాయకుడిగా పేరు తెచ్చుకొని కొనసాగుతూ ఉన్నాడు. బిఎంఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి గ్రామంలో ప్రజలకు, పాఠశాలల్లోబడి పిల్లలకు పాఠ్యపుస్తకాలు నోట్స్ లు ఫర్నిచర్లు, ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలనుంచి మంచి యువకుడిగానుబ్బారెడ్డిపేరుతెచ్చుకున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో రేజర్ల పంచాయతీ సర్పంచిగా తన తల్లి భీమిరెడ్డి అరుణ,తో పాలకవర్గాన్ని కైవసం చేసుకున్నారు. అలాగే ఇటీవల జరిగిన సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో సైతం రెండు, మూడు వార్డుల్లో భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఎన్నికల ఇన్చార్జిగా వ్యవహరించి కౌన్సిలర్లను గెలిపించుకొని తను సత్తా చాటాడు.

ఎమ్మెల్యే దంపతులకు నమ్మినబంటు.....

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయనందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లకు భీమిరెడ్డి సుబ్బారెడ్డి అత్యంత సన్నిహితులు,నమ్మినబంటుగా పేరు తెచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రేజర్ల గ్రామంలో ఎమ్మెల్యే దంపతుల సహకారంతో గతంలో ఎన్నడూ లేని విధంగా దాదాపు పది కోట్ల రూపాయల అంచనా తో గ్రామంలో అన్ని వీధుల్లో మట్టి రోడ్లు లేకుండా సిసి రోడ్లు, వీధుల్లో సైడ్ డ్రైన్స్ నిర్మాణాలు, పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. ఇదే కాకుండా గ్రామంలో సత్తుపల్లి టు విజయవాడ వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఎంతో విలువైన ఎన్టీఆర్ కెనాల్ మొత్తాన్ని సింగరేణి సహకారంతో మట్టితో పూడ్చించి దాదాపు 8 ఎకరాల ఈ విస్తీర్ణాన్ని సుమారు 200 మంది నిరుపేద కుటుంబాల వారికి నీడ కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించే దశలో ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశారు. సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో త్వరలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతుల సహకారంతో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చే పేదలకు ఇళ్ల పట్టాలపంపిణీ కార్యక్రమం చేపట్టానికి శ్రీకారం చుట్టారు.

పిన్న వయసులో మండల పగ్గాలు.....

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లేకపోయినా గత దశాబ్దం నుండి పార్టీ కోసం కష్టపడి పని చేస్తూ ఎన్నో అవమానాలకుఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ అభిమానులకు కార్యకర్తలకు అండదండగా ఉంటూ పార్టీని బతికించుకుంటూ నమ్మిన క్యాడర్ను చెదిరిపోనివ్వకుండా పార్టీలో చురుకైన యంగ్ అండ్ డైనమిక్ నాయకుడిగా కొనసాగుతూ ఉన్న సుబ్బారెడ్డి పనితనాన్ని కాంగ్రెస్ అధిష్టాన వర్గం గుర్తించి పట్టుమని 40 ఏళ్ల పిన్న వయసులోనే మండల పార్టీ పగ్గాలుచేతికిచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. యంగ్ అండ్ డైనమిక్ కాంగ్రెస్ యువ నాయకుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి పేరును కాంగ్రెస్ అధిష్టానం రెండు మూడు రోజుల్లో పేరు ఖరారు చేయనున్నట్లు తెలిసింది.

ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి పిలుపు

నేలకొండపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్షి ్మ పిలుపు నిచ్చారు. సంతూర్ కంపెనీ వారి సౌజన్యంతో గురువారం నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఇంటింటికి చేతి సంచుల పంపిణీ కార్యక్రమాన్ని సంతూర్ ఏరియా సేల్స్ ఆఫీసర్ జాషువా తో కలిసి ఆమె పంపిణీ చేశారు. అంతకు ముందు గ్రామంలో ప్లాస్టిక్ నివారణ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంతూర్ ఏరియా సేల్స్ ఆఫీసర్ జాషువా మాట్లాడుతూ సమాజంలో ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా పెరిగిందని దాని వలన భవిష్యత్ తరాలకు అనేక ఇబ్బందులు ఏర్పడతాయని ఆయన చెప్పారు. ఇప్పటికైనా ప్లాస్టిక్ నివారణ కోసం జరిగే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన చెప్పారు. ప్లాస్టిక్ నివారణ జరిపి భవిష్యత్ తరాలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంతూర్ డిస్ట్రిబ్యూటర్, స్థానిక వాణిజ్య ప్రముఖులు, వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు మాటూరి సుబ్రమణ్యం, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మద్దినేని మహేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంపత్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు చింతమల్ల సింధు, కూరాకుల ప్రమీల, తోట వాసు, సోడేపొంగు ఈశ్వరి, కూచుపూడి శ్రీదేవి, రేపాకుల రాంబాయమ్మ, లింగం యలమంద, వంగవీటి పవన్ కుమార్, సామర్ల కోటేశ్వరరావు, రాయపూడి రోహిత్, కాసాని వెంకటమ్మ, కోడిరెక్క వినోద్, మన్నే సుప్రజ, గ్రామ పెద్దలు ఏటుకూరి రామారావు, ఎర్ర నాగేశ్వరరావు, దోసపాటి అచ్యుతరామయ్య, బోనగిరి రామశేషయ్య, కె.వి.రామిరెడ్డి, కూరాకుల నాగేశ్వరరావు, రేపాల సూరయ్య, వెంకటేష్, ప్రశాంత్, సందీప్, సొంతూరు కంపెనీ సేల్స్ టీం, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి

బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా కిరణ్ కుమార్ పిలుపు

నేలకొండపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా కిరణ్ కుమార్ పిలుపు నిచ్చారు. భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మూటాపురం గ్రామానికి చెందిన చావా కిరణ్ కుమార్ నియామకమైనారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ కమిటీ ఆధ్వర్యంలో చావా కిరణ్ కుమార్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తన పై ఎంతో నమ్మకంతో బిజెపి పార్టీ అధి స్థానం రాష్ట్ర స్థాయిలో ఇంతటి బాధ్యతలు అప్పగించినందుకు బిజెపి పార్టీ రాష్ట్ర నాయకత్వానికి చావా కిరణ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేలకొండపల్లి మండల కమిటీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నె కృష్ణారావు, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు భవనాసి దుర్గారావు, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్. షరీఫుద్దీన్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, నాయకులు పుట్టా సత్యనారాయణ, సూరేపల్లి జ్ఞానరత్నం, గేల్లా చక్రపాణి, కొండా హర్షవర్ధన్, కట్ట అప్పారావు, కందరబోయిన గోపి, తుపాకుల సతీష్, తంగిళ్ళ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పంట అవశేషాలను కలియదున్నుకోవాలి

కాల్చడం వల్ల భూసారం నశిస్తుంది..

మండల ఏవో రామడుగు వాణి

కూసుమంచి, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త) :

రైతులు పంట అవశేషాలను కాల్చివేయడం వల్ల భూసారం నశిస్తుందని, వేడికి మేలుచేసే సూక్ష్మ జీవులు చనిపోతాయని మండలవ్యవసాయాధికారిణి రామడుగు వాణి సూచించారు. గురువారం మండలంలోని జీళ్లచెరువు గ్రామంలో మొక్కజొన్న పంట అవశేషాలు తగులబెడుతున్న రైతుల వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పంట అవశేషాలు తగులబెట్టడం మూలాన అనేక అనర్థాలు ఉన్నాయని తెలిపారు. భూమి సహజత్వాన్ని కోల్పోతుందని, తదుపరి వేసే పంట ఎదుగుదలపై ఆ ప్రభావం పడుతుందని, అప్పుడు మందులు ఎక్కువ వాడాల్సి వస్తుందని తెలియజేశారు. అదే అవశేషాలను చేలోనే కలియదున్నితే అనేక లాభాలు ఉన్నాయన్నారు. కలియదున్నడం వల్ల ఎరువుగా మారి పంట ఎదుగుదలకు దోహదం చేస్తుందని వివరించారు. కాల్చడం వల్ల భూమి సహజత్వాన్ని కోల్పోవడమే కాకుండా...పర్యావరణ కాలుష్యం జరుగుతుందన్నారు. కావున రైతులు గమనించి అవశేషాలు కాల్చకుండా భూమిలోనే కలియదున్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గాదరి హాసిని కి మంత్రి లక్ష్మణ్ కుమార్ ఘన సన్మానం ..!

10వ తరగతి ఫలితాల్లో గౌలిదొడ్డి గురుకులంలో రెండోవ స్థానం.

తిరుమలాయపాలెం,ఏప్రిల్ 30(ప్రభాత వార్త)

తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామానికి చెందిన గాదరి వెంకన్న, సుమలతల ద్వితీయ పుత్రిక గాదరి హాసిని ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ఘనంగా సన్మానించినారు. హాసిని హైదరాబాద్ (రంగారెడ్డి) గౌలిదొడ్డి!!!గురుకుల పాఠశాల పదవ తరగతి చదివి బుధవారం వెలువడిన పరీక్షా ఫలితాలలో 600/581 మార్కులు సాధించి గౌలిదొడ్డి గురుకుల పాఠశాల యందు ద్వితీయ స్థానం పొందినది. ఈ సందర్భంగా గురువారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ వారి ఆధ్వర్యంలో!!!ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గురుకుల పాఠశాల ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచిన వారిని సన్మానించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన హాసిని కి మంత్రి పూల బొకే అందించి శాలువా కప్పి, గౌరవ సత్కార మెడల్ వేసి ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దంపతులు (ఆటో డ్రైవర్) కూతురు గాదరి హాసిని గురుకులంలో ద్వితీయ స్థానం సాధించినందుకు ఎంతో సంతోషంగా ఉందని ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలు ఎంతో గొప్ప ఫలితాలు సాధిస్తున్నాయని ఇలాంటివారు మంచి ప్రతిభ చూపించటం ప్రభుత్వానికే వన్నెతెచ్చే విధంగా ప్రతిభ కనబడుచారని ప్రశంసించారు. ఇంకా గొప్ప చదువులు చదివి వారు అనుకున్నా లక్ష్యాన్ని చేరుకుని ఉన్నత అధికారులుగా కొలువులు పొందాలని ఆయన ఆకాంక్షి ంచారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ విద్యార్థిని నీలక్ష ్యం ఏమిటని అడుగగా సివిల్స్ సాధించడమే తన ఏకైక కోరికని హాసిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాలల (టీజీఎస్ డబ్ల్యు ఆర్ ఈ ఐ ఎస్) కార్యదర్శి విజయేంద్ర బోయి(ఐఏఎస్) ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్సీ డి విభాగం సబ్య సాచి ఘోష్ (ఐఏఎస్) ప్రిన్సిపాల్ కల్పన, హాసిని అన్న చింతమల్ల వంశీ, గురుకుల పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా వాడకం తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి ..!

ఉద్యాసన శాస్త్రవేత్తలు డాక్టర్ వి.చైతన్య.

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 30(ప్రభాత వార్త)

యూరియా వాడకం తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, శాస్త్రీయ సాగుతో పెట్టుబడి ఖర్చులు తగ్గి, లాభాలు పెరుగుతాయని కృషి విజ్ఞాన కేంద్రం వైరా ఉద్యాసన శాస్త్రవేత్తలు డాక్టర్ వి.చైతన్య పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చేందుకు, శాస్త్రీయ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'అనే

కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఏప్రిల్ 27 నుంచి మే 23వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తారు. దీనిలో భాగంగానే మండల పరిధిలోని హోస్నాబాద్ గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కొవ్వూరు పద్మా సత్తిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి. చైతన్య మాట్లాడుతూ, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి వైవిధ్యీకరణతో ముందుకు సాగాలని, సిఫార్సు చేసిన సన్న రకం వరి పంటను సాగు చేసుకుని అధిక దిగుబడులు పొందాల న్నారు.యూరియా వాడకం తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, శాస్త్రీయ సాగుతో పెట్టుబడి ఖర్చులు తగ్గి, లాభాలు పెరుగుతాయని, పత్తి సాగులో చాలు పద్ధతిని అవలంబించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్. సీతారామరెడ్డి, ఏఈఓ ప్రదీప్, కళ్యాణ్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలకు నెల రోజులు సెలవులు

కారేపల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త

వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం వారు మే ఒకటో తారీకు నుండి మే 31 వ తారీకు 2026 సంవత్సరం వరకు అంగన్వాడి పిల్లలకు సెలవులు ప్రకటించినట్లు సిడిపిఓ దయామణి గురువారం తెలిపారు. సిడిపిఓ మాట్లాడుతూ.అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు సెలవులు పొందినప్పటికీ పిల్లలకు టేక్ హోమ్ రేషన్ టి హెచ్ ఆర్ పంపిణీ చేయాలన్నారు. సున్నా నుండి ఐదు సంవత్సరాల పిల్లల అభివృద్ధి పరిశీలన కోసం సర్వేలు నిర్వహించడం ఇంటింటికి సందర్శనలు చేయటం ప్రీ స్కూల్ ప్రవేశాలు పెంచడం మరియు డ్రాప్ అవుట్ పిల్లలను తిరిగి చేర్పించడం కార్యక్రమాలు కొనసాగించాల్సి ఉంటుంది. అన్నారు. సిడిపిఓ పంపించింది అదేవిధంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 27వ తారీకు నుండి మే రెండో తారీకు వరకు నిర్వహించే చైల్డ్ సేఫ్టీ వీక్ మే 25 నుండి మే 30 వరకు నిర్వహించే ఉమెన్ థీమ్ వీక్ కార్యక్ మాలలో సిబ్బంది ఎ ా ల ్ల ా ల ని కోరారు. అదేవిధంగా అంగన్వాడి టీచర్లు బాల్య వివాహం జరిగిన, బాలలపై ఏవైనా తీవ్ర సంఘటనలు జరిగిన సమాచారం అందించి, డిపార్ట్మెంట్ అధికారులు లేదా 1098ఐసిపిఎస్ నుంచి ఎవరైనా వస్తే నహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుబ్బారెడ్డి..?

పిన్న వయసులో" సుబ్బారెడ్డి" చేతికి కాంగ్రెస్ పగ్గాలు

సత్తుపల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ బూతు లెవల్ నుంచి గ్రామ, మండల, నియోజకవర్గ, స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి కాంగ్రెస్ అధిష్టానం వర్గం ఆదిశగా చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుల నియామక కార్యక్రమాలకు అధిష్టానం కసరత్తు ప్రారంభించింది. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షినటరాజన్, టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లా నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికినడుంబిగించారు. ఏఐసిసి నాయకులు, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీలో యువకులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచనలు మేరకు రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టాన వర్గం ఆ దిశగాపావులుకదుపుతుంది. దీనిలో భాగంగా సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన యంగ్ అండ్ డైనమిక్ కాంగ్రెస్ యువ నాయకుడు, బి,ఎం, ఆర్, ట్రస్ట్‌వ్యవస్థాపకులు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి కి దక్కే అవకాశాలు ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. కాంగ్రెస్ అధిష్టాన వర్గానికి సుబ్బారెడ్డి పేరు పంపినట్లు తెలిసింది. సుబ్బారెడ్డికిదశాబ్దకాలం కాంగ్రెస్ చరిత్ర....కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయం దగ్గర నుంచి గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కి వెన్నుదన్నుగా ఉండి పార్టీ బలోపేతం, కోసం కష్టపడి పని చేస్తూ ప్రతిపక్షంలో ఉండి గ్రామపంచాయతీ సర్పంచ్ ను, సొసైటీ చైర్మన్ ను, గెలిపించుకొని యువ డైనమిక్ కాంగ్రెస్ నాయకుడిగా పేరు తెచ్చుకొని కొనసాగుతూ ఉన్నాడు. బిఎంఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి గ్రామంలో ప్రజలకు, పాఠశాలల్లోబడి పిల్లలకు పాఠ్యపుస్తకాలు నోట్స్ లు ఫర్నిచర్సు, ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలనుంచి మంచి యువకుడిగాసుబ్బారెడ్డి పేరుతెచ్చుకున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో రేజర్ల పంచాయతీ సర్పంచిగా తన తల్లి భీమిరెడ్డి అరుణ,తో పాలకవర్గాన్ని కైవసం చేసుకున్నారు. అలాగే ఇటీవల జరిగిన సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో సైతం రెండు, మూడు వార్డుల్లో భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఎన్నికల ఇన్చార్జిగా వ్యవహరించి కౌన్సిలర్లను గెలిపించుకొని తను సత్తా చాటాడు.ఎమ్మెల్యే దంపతులకు నమ్మినబంటు.....సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయనందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లకు భీమిరెడ్డి సుబ్బారెడ్డి అత్యంత సన్నిహితులు,నమ్మినబంటుగా పేరు తెచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రేజర్ల గ్రామంలో ఎమ్మెల్యే దంపతుల సహకారంతో గతంలో ఎన్నడూ లేని విధంగా దాదాపు పది కోట్ల రూపాయల అంచనా తో గ్రామంలో అన్ని వీధుల్లో మట్టి రోడ్లు లేకుండా సిసి రోడ్లు, వీధుల్లో సైడ్ డ్రైన్స్ నిర్మాణాలు, వలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. ఇదే కాకుండా గ్రామంలో సత్తుపల్లి టు విజయవాడ వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఎంతో విలువైన ఎన్టీఆర్ కెనాల్ మొత్తాన్ని సింగరేణి సహకారంతో మట్టితో పూడ్పించి దాదాపు 8 ఎకరాల ఈ

విస్తీర్ణాన్ని సుమారు 200 మంది నిరుపేద కుటుంబాల వారికి నీడ కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించే దశలో ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశారు. సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో త్వరలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతుల సహకారంతో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చే పేదలకు ఇళ్ల పట్టాలపంపిణీ కార్యక్రమం చేపట్టానికి శ్రీకారం చుట్టారు. పిన్న వయసులో మండల పగ్గాలు.....రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లేకపోయినా గత దశాబ్దం నుండి పార్టీ కోసం కష్టపడి పని చేస్తూ ఎన్నో అవమానాలకుఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ అభిమానులకు కార్యకర్తలకు అండదండగా ఉంటూ పార్టీని బతికించుకుంటూ నమ్మిన క్యాడర్ను చెదిరిపోనివ్వకుండా పార్టీలో చురుకైన యంగ్ అండ్ డైనమిక్ నాయకుడిగా కొనసాగుతూ ఉన్న సుబ్బారెడ్డి పనితనాన్ని కాంగ్రెస్ అధిష్టాన వర్గం గుర్తించి పట్టుమని 40 ఏళ్ల పిన్న వయసులోనే మండల పార్టీ పగ్గాలుచేతికిచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. యంగ్ అండ్ డైనమిక్ కాంగ్రెస్ యువ నాయకుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి పేరును కాంగ్రెస్ అధిష్టానం రెండు మూడు రోజుల్లో పేరు ఖరారు చేయనున్నట్లు తెలిసింది.

మణుగూరు ఏరియాలో 103 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

ఇదే స్ఫూర్తితో బొగ్గు ఉత్పత్తి చేయాలి

ఏరియా జిఎం దుర్గం రామచందర్

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 30:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గడిచిన మాసంలో 103 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు ఏరియా జిఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత నెలలో ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 9.లక్షల 58వేల 500 టన్నులకు గాను 9 లక్షల 85 వేల 534 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిన్నట్లు, ఏరియా నుంచి 10 లక్షల 01 వేల 51 టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు తెలిపారు. గత నెలలో ఓవర్ బర్డెన్ డిపార్ట్ మెంటల్ గా 12 లక్షల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 10 లక్షల 83వేల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగిందని 90 శాతం నమోదైనట్లు తెలిపారు. మణుగూరు ఏరియాలో ఇదే స్ఫూర్తితో బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉందని సమిష్టి కృషి తో సంస్థ నిర్దేశిత లక్ష్యాన్ని సాధించేందుకు శ్రమించనున్నట్లు పక్క ప్రణాళికతో పనులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మణుగూరు ఓసీ విస్తరణ భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందన్నారు . ఈ సమావేశంలో ఏరియా ఎస్ ఓ టూ జీఎం బి. శ్రీనివాసచారి, ఏరియా రక్షణ అధికారి వెంకట రామారావు, పీకే ఓ సి ప్రాజెక్టు ఆఫీసర్ ఎం. రమేష్, ఏజిఎం(ఐఈడి)సిహెచ్ రాంబాబు, మణుగూరు ఓసి పీవో ఇ.శ్రీనివాస్, ఏజీఎం (ఐ ఈ డీ) సిహెచ్ రాంబాబు, డీజీఎం డిజిఎం(సివిల్) శివ ప్రసాద్ , డివైసిఎంఓ జ్యోతిర్మై, ఏరియా సెక్యూరిటీ అధికారి కె. శ్రీనివాస్, సీనియర్ ఎస్టేట్స్ అధికారిని కల్లేపల్లి స్వప్న, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలి

నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహణ

పాల్గొన్న కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అర్హత కలిగిన జర్నలిస్టులకు పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జారీ ప్రక్రియను కచ్చితంగా అమలు చేయాలని, ముఖ్యంగా జి.ఓ. నెం. 252లో పేర్కొన్న నియమ నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు. అక్రిడిటేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా, నిజాయితీతో పరిశీలన చేపట్టి అర్హులైన వారికి మాత్రమే కార్డులు జారీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధుల సేవలను గౌరవిస్తూ, వారికి అవసరమైన సౌకర్యాలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమీషనర్ యు గురులింగం చిట్యాలకు బదిలీ

వైరా టౌన్ ఏప్రిల్ 30 (ప్రభాతవార్త)

వైరా మున్సిపల్ కమీషనర్ యు గురులింగం ఉమ్మడి నల్గొండ జిల్లా చిట్యాలకు బదిలి అయ్యారు. 2025 ఫిబ్రవరి లో వైరా కు వచ్చిన గ్రేడ్ 2 అధికారిగా యు గురులింగం కొద్ది రోజులుగా గురులింగం బదిలీ అవుతారనే చర్చ జరుగుతుంది. అందుకు కారణం అతనే వైరా నుండి బదిలీ కోరుకుని స్వంత జిల్లాకు వెళ్లాలని చేసుకున్న ప్రయత్నాల వల్ల ప్రచారం లోకి వచ్చాడు. పాలక వర్గం లేని సమయం లో అదనపు కలెక్టర్ శ్రీజ ప్రత్యేక అధికారిగా ఉన్నా కమీషనర్ దే హవా. మున్సిపల్ వ్యవహారాలలో తాను చెప్పిందే వినాలనే ధోరణి కలిగిన కమీషనర్ వివాదాస్పదుడు గా మిగిలారు. మున్సిపల్ ఎన్నికలు జరిగిన ఫిబ్రవరి నెల నుండి పాలకవర్గం తో ఎడ ముఖం పెడ ముఖంగానే ఉంటున్నారని తెలిసింది. అడ్మినిస్ట్రేషన్ విషయం లో కూడా అతను చెప్పిందే అందరూ వినాలనే ధోరణి ప్రదర్శిస్తున్నారని ముద్ర వేయించుకుని ఎట్టకేలకు బదిలీ అయ్యారు. 8 సంవత్సరాలలో గురులింగం 15 వ కమీషనర్. కమీషనర్ ను బదిలీ చేసిన తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ వైరా మున్సిపాలిటీ కి కొత్త కమీషనర్ ను ప్రస్తుతం పంపించలేదు.

ఏసీబీ వలలో ఫారెస్ట్ బీట్ అధికారి

పదివేలు లంచం తీసుకుంటు ఉండగా పట్టుకున్న ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్

గుండాల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

పోడు రైతు నుండి పదివేలు లంచం తీసుకుంటు ఉండగా ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో గురువారం దాడి చేసి ఓ ఫారెస్టు బీట్ అధికారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. రైతు నుండి పది వేలు లంచం తీసుకుంటు మండల పరిధిలోని నడిమిగూడెం ఫారెస్టు బీట్ అధికారి బానోతు నరేష్ ఏసీబీ కి పట్టుబడ్డారు. మారుమూల గ్రామాల నుండి ఏసీబీ కి ఫిర్యాదులు అందె స్థాయిలో ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్. ప్రజలను చైతన్య వంతులను చేశారు. ఫిర్యాదు రాగానే స్పందించడం తో ప్రజల్లో అవేర్నెస్ బాగా పెరిగింది. గుండాల మండలం సాయనపల్లి లో పోడు రైతును ఇబ్బంది పెట్టకుండా ఉండేందుకు ఈ లంచం తీసుకుంటు బీట్ అధికారి ఏసీబీ కి చిక్కారు. మండలంలో ఇది రెండవ ఏసీబీ దాడి : గత ఆరు సంవత్సరాల క్రితం మండలంలో మండల ప్రజా పరిషత్ అధికారి (ఎంపీడీవో) గా విధులు నిర్వహిస్తూ కాంట్రాక్టర్ కి బిల్లులు మంజూరి కి లంచం డిమాండ్ చేయగా కాచినపల్లి గ్రామంలో

నగదు తీసుకుంటున్న క్రమంలో పట్టుకున్న సంఘటన మొదటిసారిగా జరిగింది. నేడు పోడు భూములు సాగు చేసుకుంటున్న నిరుపేద ఆదివాసి రైతులను ఇబ్బంది పెడుతున్న క్రమంలో ఒక బీట్ ఆఫీసర్ కి పదివేలు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు ఇది మండలంలో రెండవ సంఘటన రైతులు ఏసీబీ అధికారులకు సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించి పట్టుకోవడం పట్ల పలు రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.